

అనంతపురం ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో బస్సు వద్ద రద్దీ

సొంతూళ్లకు పరుగో పరుగు..

➡ దసరా సందర్భంగా 210 ప్రత్యేక బస్సులు
➡ అన్నింటా సాధారణ ఛార్జీలే..

అనంతపురం ఆర్టీసీ, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సుల్లో దసరాకు సొంతూరుకు వెళ్లే వారికి ప్రభుత్వం తీపి కబురు అందిస్తోంది. ప్రత్యేక బస్సుల్లో సైతం సాధారణ ఛార్జీలను వసూలు చేయాలని నిర్ణయించారు. సాధారణ ఛార్జీలు వసూలు చేస్తుండటంతో ప్రైవేటులో అధిక ధరలకు కళ్లెం వేసినట్లు అయింది. ఈనెల 4 నుంచి 11 వరకు 110 బస్సులు సొంతూళ్లకు వచ్చే వారికి ఏర్పాటు చేశారు. మళ్లీ తిరుగు ప్రయాణంలో కూడా అసౌకర్యం ఉండకూడదనే ఉద్దేశంతో దసరా అనంతరం ఈనెల 13 నుంచి 16 వరకు 100 బస్సులు రాకపోకలు సాగించనున్నాయి.

ముందస్తు రిజర్వేషన్ చేసుకుంటే 10 శాతం రాయితీ

ప్రత్యేక బస్సులు అన్నింటిలో ఇప్పటికే రిజర్వేషన్ ప్రారంభం అయింది. రాను, పోనూ ఒకేసారి ముందస్తు రిజర్వేషన్ చేసుకుంటే 10 శాతం రాయితీ అమలు చేస్తున్నామని అనంతపురం ఆర్టీసీ రీజినల్ మేనేజరు సుమంత్ ఆర్ ఆదోని తెలిపారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణకు హైదరాబాద్‌తో పాటు అన్ని ముఖ్య కేంద్రాల్లో అధికారులు, సూపర్‌వైజర్లు ఏర్పాటు చేశామన్నారు.

ప్రత్యేక బస్సులు ఇలా..

నగరం	దసరా ముందు	దసరా తర్వాత
బెంగళూరు	48	41
విజయవాడ	6	7
తిరుపతి	3	4
ఒంగోలు/నెల్లూరు	4	7
హైదరాబాద్	45	35
చెన్నై	4	6
మొత్తం:	110	100

కిటకిట తప్పలేదు..

అక్టోబరు 2న గాంధీ జయంతి, తర్వాత దసరా పురస్కరించుకొని విద్యాలయాలకు సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు తమ సొంతూళ్లకు కదిలారు. మంగళవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం కిటకిటలాడింది.



అదిగో బస్సు.. పరిగెడుతున్న విద్యార్థులు

పత్తి క్వింటాలు రూ.7,521

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో పత్తి రైతులు ఏవిధంగా నష్టపోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని జేసీ శివనారాయణ శర్మ అన్నారు. నాణ్యతను బట్టి క్వింటాలు రూ.7521తో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాలయంలో నిర్దేశిత శాఖల అధికారులతో సమీక్ష జరిపారు. నాణ్యతా ప్రమాణాల ప్రకారం బన్ని/బ్రహ్మ రకం పత్తి పొడువు 29.50 నుంచి 30.50 మీమీ వరకు, మైక్రో నైర్ విలువ 3.50 నుంచి 4.30 దాకా ఉండాలన్నారు. తాడిపత్రి, గుత్తి మార్కెట్ యార్డుల కార్యదర్శిలను సంప్రదించాలని జేసీ సూచించారు.


అంగన్‌వాడీ పోస్టులకు తీవ్ర పోటీ

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: జిల్లా స్త్రీశిశు సంక్షేమ శాఖ (ఐసీడీఎస్) పరిధిలోని అంగన్‌వాడీ పోస్టులకు అభ్యర్థినుల నుంచి తీవ్ర పోటీ నెలకొంది. దరఖాస్తుల స్వీకరణ గడువు మంగళవారంతో ముగిసింది. గత నెల 25 నుంచి ఈనెల ఒకటో తేదీ దాకా జిల్లాలోని 11 ప్రాజెక్టుల స్థాయిలో దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 84 పోస్టులకు 303 మంది దరఖాస్తు చేసుకున్నారు. అంగన్‌వాడీ కార్యకర్త పోస్టులు 9కి 68 మంది, నాలుగు మినీ కార్యకర్త పోస్టులకు 11 మంది, 71 సహాయకుల పోస్టులకు 224 మంది పోటీ పడుతున్నారు. అర్హులను మౌఖిక పరీక్షకు ఆహ్వానిస్తామని పీడీ శ్రీదేవి తెలిపారు.

7 పోస్టులు.. 85 మంది బాలసదన్‌లో (చిల్డ్రెన్ హోం) ఖాళీగా ఉన్న ఏడు పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించారు. మొత్తం 85 మంది పోటీ పడుతున్నారు. మంగళవారమే గడువు ముగిసింది. ఒక స్టోర్ కీపర్ పోస్టుకు 47 మంది, హౌస్ కీపర్‌కు పది, రెండు ఎడ్యుకేటర్ పోస్టులకు పది మంది, రెండు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, మ్యూజిక్ టీచరు పోస్టులకు పది మంది, పీటీ-యోగా పోస్టుకు 8 మంది దరఖాస్తు చేసుకున్నారు.

మేఘం నిలవనంది.. చినుకు రాలకుంది

● పంటలపై తీవ్ర ప్రభావం ● ఉమ్మడి అనంత జిల్లాలో పెరిగిన సాధారణ ఉష్ణోగ్రతలు



ఈనాడు, అనంతపురం

ఉమ్మడి జిల్లాను వర్షాభావ పరిస్థితులు పట్టి పీడిస్తున్నాయి. సకాలంలో వానలు కురవక వర్షాధార పంటలు దెబ్బతిన్నాయి. రెండేళ్లుగా ఖరీఫ్‌లో పంటలు చేతికందలేదు. రబీలో అరకొరగా సాగు చేసిన దిగుబడులు రావడం లేదు. వాతావరణ పరిస్థితుల్లో మార్పుల కారణంగా ఉమ్మడి అనంత జిల్లాలో కరవు పరిస్థితులు తాండవిస్తున్నాయి. ఈ ఏడాది వర్షాలు కురవకపోవడానికి ఉష్ణోగ్రత, గాలి వేగంలో పెరుగుదలే కారణమని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఖరీఫ్‌లో ఎల్నినో ప్రభావం కారణంగా లోటు వర్షపాతం.. రబీలో లానినో ప్రభావంతో అధిక వర్షాలు కురుస్తున్నాయని స్పష్టం చేస్తున్నారు. రెండేళ్లుగా ఇదే పరిస్థితులు కనిపిస్తున్నాయని.. వర్షాధార పంటల్లో దిగుబడి తగ్గిపోతూ వస్తోందని పేర్కొంటున్నారు.

జులై, సెప్టెంబరే కీలకం

ఉమ్మడి జిల్లాలో అత్యధిక శాతం రైతులు జూన్ నెలాఖరు లేదంటే జులై మొదటివారంలో విత్తనాలు విత్తుకుంటారు. సెప్టెంబరులో పంట కాయ దశకు చేరుకుంటుంది. ఈ రెండు నెలల్లో పంటలకు వర్షం ఎంతో అవసరం. ఈ ఏడాది జులై, సెప్టెంబరు నెలల్లో 50 శాతం లోటు వర్షపాతం నమోదైంది. రెండు నెలల్లో 4 రోజులకు మించి వర్షాలు కురవలేదు. ఈ ఏడాది జులైలో 11, 16 తేదీలు, సెప్టెంబరులో 1, 18 తేదీల్లో.. సగటున 4 మి.మీ. వర్షపాతం నమోదైంది. జులైలో విత్తుకున్న పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అంతకు ముందు విత్తుకున్న పంటలు సైతం సెప్టెంబరులో వర్షాలు లేక ఎండిపోతున్న పరిస్థితి నెలకొంది.

- ఈ ఏడాది జులైలో 62 శాతం, సెప్టెంబరులో 56 శాతం లోటు వర్షపాతం నమోదైంది. ఫలితంగా వేరుసెనగ, పత్తి, కంది, ఆముదం వంటి పంటలు దెబ్బతిన్నాయి.
- వేరుసెనగ ఎదగకపోవడంతో వేర్లు బలహీనపడి కాయలు దిగలేదు. చెట్టుకు 5 కాయలు కూడా రాలేదు. పత్తిలో చెట్టుకు 80 నుంచి 90 కాయలు ఉండాల్సి ఉండగా.. పెరగకపోవడంతో 20 నుంచి 30 కాయలే ఉన్నాయి.
- ఆముదంలో ఒక కంకికి మించి రాలేదు. కందిలో మొక్క విస్తరించకపోవడంతో దిగుబడి 30 శాతం కూడా వచ్చే పరిస్థితి లేదని అధికారులు చెబుతున్నారు.

ఈ ఏడాది ఖరీఫ్‌లో అనంతపురం జిల్లా వర్షపాతం వివరాలు

నెల	సాధారణం (మి.మీ.)	నమోదైంది (మి.మీ.)	వ్యత్యాసం (మి.మీ.)
జూన్	61	147	+86
జులై	63.1	24.4	-38.7
ఆగస్టు	83.8	211	+127.2
సెప్టెంబరు	110.9	48.4	-62.5

4 డిగ్రీలు పెరిగి..

అనంతలో గాలివేగం అధికంగా ఉంటుంది. ముఖ్యంగా ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో ఆకాశంలో మేఘాలు నిలువనంతంగా గాలి వీస్తుంది. సాధారణంగా వర్షాలు బాగా కురవాలంటే గాలి వేగం గంటకు 12-15 కిలోమీటర్ల మధ్యలో ఉండాలి. ఉమ్మడి అనంత జిల్లాలో ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో గాలి వేగం గంటకు 30-40 కిలోమీటర్లుగా నమోదైంది. దీని కారణంగా మేఘాలు నిలువడం లేదు. మిగిలిన నెలల్లోనూ గాలి వేగం సగటున గంటకు 20-21 కిలోమీటర్ల మధ్య ఉంటోందని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది సగటు ఉష్ణోగ్రతల్లోనూ మార్పులు వచ్చాయని బుక్కరాయసముద్రం మండలంలోని రేకులకుంట వాతావరణ పరిశోధన స్థానం శాస్త్రవేత్త నారాయణస్వామి పేర్కొన్నారు. గతనెలలో ఉష్ణోగ్రత 32 డిగ్రీలు ఉంటే ఈసారి 36 డిగ్రీలకు చేరుకుంది. ఆగస్టులోనూ సగటున 35 డిగ్రీలు నమోదైంది. దీంతో ఎండలు పెరిగిపోయి పంటలు దెబ్బతింటున్నాయని.. బోర్లు సైతం ఒట్టిపోతున్నాయన్నారు. మరోవైపు ప్రజలు సైతం ఉక్కపోతతో అల్లాడుతున్నారు.

- వాతావరణంలో మార్పులు రబీపైనా ప్రభావం చూపుతున్నాయని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఆగస్టు, సెప్టెంబరులో ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో నేలలో తేమ తగ్గిపోతోంది. దీంతోపాటు ఉష్ణోగ్రతల్లో పెరుగుదల కారణంగా నవంబరు, డిసెంబరు నెలల్లో అవసరమైన మేర మంచు కురవడం లేదు. ఫలితంగా పప్పుశనగ పంట దిగుబడిపై ప్రభావం పడుతోందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు.

- సాధారణ గాలివేగం: గంటకు 12-15 కిలోమీటర్లు
- ఉమ్మడి జిల్లాలో సగటు వేగం: గంటకు 20-21 కి.మీ
- ఆగస్టు, సెప్టెంబరులో గాలివేగం: గంటకు 30-40 కి.మీ
- ఆగస్టు, సెప్టెంబరులో సాధారణ ఉష్ణోగ్రత: 32 డిగ్రీలు
- కొద్దిరోజులుగా నమోదైన ఉష్ణోగ్రత: 36 డిగ్రీలు



పరిశ్రమ పేరుతో స్వాహా

● రుణం తీసుకుని.. యంత్రాలు మాయం చేసిన వైకాపా నాయకుడు
● అధికారుల ఫిర్యాదుతో కేసు నమోదు

బెళుగుప్ప, ఉరవకొండ, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో పరిశ్రమ నిర్వహణకు అధికార బలంతో రుణం తీసుకున్న వైకాపా నాయకుడు.. రుణాన్ని తిరిగి చెల్లించకపోగా, యంత్రాలను సైతం మాయం చేసి... మోసం చేసిన ఘటన బెళుగుప్ప మండలంలో వెలుగు చూసింది. మంగళవారం ఎస్ఐ శివ తెలిపిన వివరాలిలా... బెళుగుప్ప వైకాపా మండల కన్వీనరు చిన్న మచ్చన్న బ్రాహ్మణపల్లి సమీపంలో సిమెంట్ ఇటుకల తయారీకి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ నుంచి 2020, జూన్‌లో రూ.43.90 లక్షల రుణాన్ని పొందాడు. ఆ మొత్తంతో శ్రీసాయి ఫ్లైయాష్ బ్రిక్ ఇండస్ట్రీస్‌ని ప్రారంభించాడు. కొంతకాలం పాటు పరిశ్రమను నడిపిన అతను.. తీసుకున్న రుణాన్ని సంస్థకు తిరిగి చెల్లించలేదు. ఈ క్రమంలో ఈ ఏడాది మే, 30న కార్పొరేషన్ అధికారులు పరిశ్రమను తనిఖీ చేశారు. రుణం తీసుకుని ఏర్పాటు చేసిన.. ఏడు యంత్రాలు పరిశ్రమలో అధికారులకు కనిపించలేదు. దానిపై విచారిస్తే రుణం పొందిన వ్యక్తి నుంచి సరైన సమాధానం లేకపోయింది. చట్ట విరుద్ధంగా యంత్రాలను మాయం చేయడమే కాకుండా, నిబంధనల ప్రకారం రుణాన్ని తిరిగి చెల్లించకుండా మోసం చేశారని ఈ ఏడాది జులైలో సంస్థ అనంతపురం మేనేజరు వెంకట మహేశ్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. విచారించిన పోలీసులు మంగళవారం బెళుగుప్ప పోలీస్ స్టేషన్‌లో చిన్న మచ్చన్నపై క్రిమినల్ కేసు నమోదు చేశారు.

పండగలా పింఛన్ల పంపిణీ

ఒక్క రోజులోనే 98 శాతం పూర్తి

అనంత సంక్షేమం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో పండగ వాతావరణంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ప్రక్రియ సాగింది. ఎక్కడికక్కడ ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పింఛన్ల పంపిణీలో భాగస్వామ్యం అయ్యారు. మొదటి రోజే అనంతపురం జిల్లాలో రాత్రి 7 గంటలకు ఏకంగా 98 శాతం, శ్రీ సత్యసాయిలో 97 శాతం మందికి పింఛన్లు పంపిణీ చేశారు. అనంత నగరంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసీయూలో ఉన్న బి.లక్ష్మమ్మకు సంబంధిత సచివాలయం సంక్షేమ అభివృద్ధి కార్యదర్శి లక్ష్మీనారాయణతో పాటు పలు ప్రాంతాల్లో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి అందజేశారు. సచివాలయం ఉద్యోగులు ఉదయాన్నే నేరుగా పింఛన్ దారుల ఇళ్ల వద్దకు వెళ్లి పంపిణీ చేశారు. పెనుకొండలో బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత, కదిరి నియోజకవర్గం తలుపుల మండలంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, అనంతపురంలోని సున్నం గేరి, గౌసుల్‌వార వీధిలో ఇళ్ల వద్దకు వెళ్లి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టరు ఓబుళమ్మ, నగరపాలక డిప్యూటీ కమిషనరు వెంకటేశ్వర్లు, యల్లనూరులో ఉదయాన్నే కలెక్టరు వినోద్‌కుమార్‌లు పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు.

	అనంతపురం	శ్రీసత్యసాయి
● మొత్తం పింఛన్లు	2,83,487	2,67,238
● పంపిణీ	2,77,809	2,59,161
● సొమ్ము రూ.కోట్లు	121.84	111.20

అనంతపురం 6.. శ్రీసత్యసాయి 23వ స్థానం

పింఛన్ల పంపిణీలో అనంతపురం జిల్లా రాష్ట్రస్థాయిలో ఆరో స్థానంలో నిలిచింది. గతంలో వాలంటీర్ల ద్వారా పంపిణీ చేస్తే గ్రామ, వార్డు సచివాలయం ఉద్యోగులు ఉదయం 6 గంటలకే ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. శరవేగంగా పంపిణీ ప్రక్రియ చేపట్టారు. జిల్లాలో అత్యధికంగా తాడిపత్రి అర్బన్‌లో 99 శాతం మందికి, అత్యల్పంగా ఆత్మకూరులో 96.67 శాతం మందికి ఎన్టీఆర్ భరోసా సొమ్ము అందజేశారు. శ్రీసత్యసాయి జిల్లా రాష్ట్రంలో 23వ స్థానంలో నిలిచింది. ఉమ్మడి జిల్లాలో బుధవారం గాంధీ జయంతి కావడంతో సాంకేతిక కారణాల వల్ల అందని వారికి గురువారం ఇంటికి వెళ్లి పంపిణీ చేయనున్నారు.



అనంతపురంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేస్తున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, డీఆర్‌డీఏ పీడీ ఓబుళమ్మ

పింఛను సొమ్ముతో సచివాలయ ఉద్యోగి ఉడాయింపు

విడపనకల్లు (ఉరవకొండ) : లబ్ధిదారులకు పింఛన్‌ను పంపిణీ చేయకుండా ఆ సొమ్ముతో గ్రామ సచివాలయ ఉద్యోగి ఉడాయించిన ఘటన విడపనకల్లులో చోటు చేసుకుంది. దీనిపై పంచాయతీ కార్యదర్శి మహబూబ్ బాషా పోలీసులకు ఫిర్యాదు చేశారు. విడపనకల్లులోని రెండో గ్రామ సచివాలయం సర్వేయరుగా పని చేస్తున్న ఇనాయతుల్లాకు గ్రామంలోని 4, 10 క్లస్టర్లలో పింఛన్ల పంపిణీ బాధ్యతను అధికారులు అప్పగించారు. ఆ రెండు క్లస్టర్లలో 57 మంది లబ్ధిదారులు ఉన్నారు. వారికి సంబంధించిన రూ.2.52 లక్షలను సోమవారం సాయంత్రమే గ్రామ సచివాలయ సంక్షేమ కార్యదర్శి సౌమ్యామిశ్రా అందించారు. మంగళవారం ఉదయం 10:30 గంటలు దాటినా సదరు ఉద్యోగి పంపిణీ చేయలేదు. మధ్యాహ్నం అయినా రాకపోవడంతో ఉద్యోగి ఉడాయించినట్లు గుర్తించిన కార్యదర్శి విడపనకల్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ అంశాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఎంపీడీవో శ్రీనివాసులు పేర్కొన్నారు.

సెక్టోరియల్ నియామకాల్లో అడ్డదారులు?

మౌఖిక పరీక్షకు ఎంపికపై విమర్శలు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే

సమగ్ర శిక్షా పథకంలో సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టుల నియామకాలు అడ్డదిడ్డంగా చేపడుతున్నారని ఉపాధ్యాయ సంఘాల నుంచి విమర్శలు వస్తున్నాయి. రెండు ఏఎంవో పోస్టులు, సీఎంవో, అసిస్టెంట్ సీఎంవో, అసిస్టెంట్ అలెస్కో, జీసీడీవో, అసిస్టెంట్ ఐఈడీ కోఆర్డినేటర్, ఏఎస్‌ఓ పోస్టులు ఖాళీ ఉన్నాయి. ఆ పోస్టులను ఫారిన్ సర్వీసు విధానంలో ఉపాధ్యాయులతో భర్తీ చేస్తున్నారు. వాటికి సంబంధించిన మౌఖిక పరీక్షలు మంగళవారం నిర్వహించారు. మొత్తం 110 దరఖాస్తులు వచ్చాయి. 35 మంది దరఖాస్తు చేశారు. కొందరు 3, 4 దరఖాస్తులు సమర్పించారు. 14 మందిని మౌఖిక పరీక్షకు ఎంపిక చేశారు. 13 మంది మౌఖిక పరీక్షకు హాజరుకాగా ఒకరు గైర్హాజరయ్యారు. అభ్యర్థుల ఎంపికపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆగస్టు 30న దరఖాస్తులు పరిశీలించారు. దరఖాస్తుల పరిశీలనలో రెండు, మూడు తప్ప మిగిలిన వాటికి ఎలాంటి అభ్యంతరాలు తెలియజేయలేదు. ఆ తరువాత లోగుట్టుగా మరోసారి దరఖాస్తులు పరిశీలించారు. రెండోసారి పరిశీలనలో కేవలం 14 మినహా ఇతర దరఖాస్తులన్నీ తిరస్కరించారు. ఇందులో ఏదో తిరకాసు ఉందని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి.

అంతా గోప్యం..

మౌఖిక పరీక్ష నిర్వహణ అత్యంత గోప్యంగా నిర్వహించడమే ఈ పోస్టుల నియామక ప్రక్రియలో అక్రమాలు జరిగినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మౌఖిక పరీక్ష అక్టోబరు 1న నిర్వహిస్తుండగా కేవలం ఒకరోజు ముందు ఎంపికైన అభ్యర్థులకు మాత్రమే చరవాణి ద్వారా సమాచారం అందించారు. ఇతర అభ్యర్థుల దరఖాస్తు తిరస్కరణకు కారణాలు కూడా చెప్పడం లేదు. మౌఖిక పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మీడియాకు కూడా సమాచారం ఇవ్వలేదు. మంగళవారం జరిగిన మౌఖిక పరీక్ష ఫొటోలు చిత్రించడానికి కూడా మీడియాను అనుమతించలేదు. మౌఖిక పరీక్షల నిర్వహణలో గోప్యం పాటించడంతో వివిధ సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు.

ఆరోపణలున్న వారికీ ఆహ్వానం

గతంలో సెక్టోరియల్ అధికారులుగా పనిచేసి, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని కూడా మౌఖిక పరీక్షకు ఆహ్వానించడం చర్చనీయాంశంగా మారింది. ముగ్గురు ఉపాధ్యాయులు గతంలో సెక్టోరియల్ అధికారులుగా పనిచేశారు. వారి సర్వీసు ముగియక ముందే బదిలీ చేయించుకొన్నారు. తాజాగా మళ్లీ దరఖాస్తు చేశారు. వారిని మౌఖిక పరీక్షకు కూడా ఆహ్వానించారు. వైకాపాకు అనుకూలంగా పనిచేసిన వారిని కూడా మౌఖిక పరీక్షకు ఆహ్వానించినట్లు సమాచారం. మరో అధికారి గతంలో పనిచేసినపుడు కేజీబీవీల్లో మత ప్రార్థనలు నిర్వహించినట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారమయ్యాయి. అప్పట్లో ఈ విషయం వివాదాస్పదంగా మారింది. పదవి నుంచి తప్పించారు. ఇలా ఆరోపణలు ఎదుర్కొన్నవారిని మౌఖిక పరీక్షకు ఎంపిక చేయడంపై అధికారులపై ఆరోపణలు వస్తున్నాయి.

పారదర్శకంగానే నిర్వహిస్తున్నాం

- నాగరాజు, ఇన్‌ఛార్జి ఏపీసీ, సమగ్ర శిక్షా

మౌఖిక పరీక్షల ఎంపిక పారదర్శకంగానే నిర్వహించాం. నిబంధనల ప్రకారం లేని దరఖాస్తులు తిరస్కరించాం. ఎంపికైన వారిని మౌఖిక పరీక్షకు హాజరు కావాలని సమాచారం ఇచ్చాం. 14 మందిని ఎంపిక చేయగా ఒకరు గైర్హాజరయ్యారు.

12 కేంద్రాల్లో టెట్ నిర్వహణ

➡ నిర్దేశిత సమయానికి ముందుగా అభ్యర్థులు చేరుకోవాలి
➡ అన్ని ఏర్పాట్లు పూర్తి
➡ 'న్యూస్‌టుడే'తో డీఈవో వరలక్ష్మి

ఎస్కేయూ, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ ఉద్యోగ నియామకాల్లో టెట్ ఉత్తీర్ణులు కావడం మొదటి మెట్టు. ఉపాధ్యాయ అర్హత పరీక్షలు (టెట్)ఈ నెల 3 నుంచి 21 వరకూ నిర్వహిస్తున్నారు. కంప్యూటర్ ఆధారితంగా టెట్ నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షల నిర్వహణపై జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మితో 'న్యూస్‌టుడే' ముఖాముఖి నిర్వహించింది. డీఈవో మాట్లాడుతూ.. టెట్ నిర్వహణపై పకడ్బందీగా ఏర్పాట్లు చేశామన్నారు. 12 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. కేంద్రాలు పరిశీలించి చెక్‌లిస్టులు కూడా అందజేశామన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పోలీసు, వైద్య, విద్యుత్తు, ఆర్టీసీ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించామన్నారు. న్యూస్‌టుడే అడిగిన ప్రశ్నలకు డీఈవో ఇలా సమాధానాలిచ్చారు.

న్యూస్‌టుడే: టెట్ పరీక్షకు ఉమ్మడి జిల్లా నుంచి ఎంతమంది దరఖాస్తు ఉన్నారు. పరీక్షలు ఎప్పటినుంచి ఎప్పటివరకూ నిర్వహిస్తున్నారు.?

డీఈవో: ఉమ్మడి అనంత జిల్లా నుంచి 44,855 మంది అభ్యర్థులు టెట్‌కి దరఖాస్తు చేసుకొన్నారు. 99 శాతం మంది ఇప్పటికే హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకొన్నారు. 3వ తేదీ నుంచి 21 వరకూ పరీక్షలు జరుగుతాయి. రోజూ రెండు విడతల్లో పరీక్షలు నిర్వహిస్తున్నాం. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పరీక్షలు జరుగుతాయి.

న్యూస్‌టుడే: పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఎన్నిగంటలకు హాజరు కావాలి. వెంట తీసుకురావాల్సిన వివరాలు తెలియజేయండి.

డీఈవో: అభ్యర్థులు హాల్‌టికెట్‌తో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఏదేనీ గుర్తింపు కార్డు వెంట తప్పనిసరిగా తీసుకురావాలి.

న్యూస్‌టుడే: పరీక్ష కేంద్రాలు అనంతపురంలోనే కాకుండా బెంగళూరులో కూడా ఏర్పాటు చేశారు. మిగిలిన కేంద్రాలు కూడా జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్నాయి. వాటి చిరునామా తెలుసుకోవడానికి అభ్యర్థులు ఇబ్బంది పడుతున్నారు. అభ్యర్థులు సులువుగా కేంద్రాల చిరునామా తెలుసుకోడానికి సూచనలు ఇవ్వగలరు..?

డీఈవో: పరీక్ష కేంద్రాల చిరునామాలు http/// deoananthapuramu.blogspot.com అనే వెబ్‌సైట్లో పొందుపరిచాం. ఇతర సమాచారం సీఎస్ఇ.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు.

న్యూస్‌టుడే: టెట్ పరీక్ష కేంద్రాలు ఎక్కడెక్కడ ఏర్పాటు చేశారు. జిల్లాలో మొత్తం ఎన్ని కేంద్రాలున్నాయి?

డీఈవో: అనంతపురంలో ఎస్ఆర్ఐటీ, అనంతలక్ష్మి, ఎస్వీఐటీ, పీవీకేకే, శ్రీసాయిబాలాజి పీజీ కళాశాల, నేషనల్ కౌన్సిల్ ఫర్ ది చర్చ్ సోసియల్ యాక్షన్ ఇండియా, తాడిపత్రిలో సీవీ రామన్ ఇంజినీరింగ్ కళాశాల, తాడిపత్రి ఇంజినీరింగ్ కళాశాల, గుత్తిలో గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల బెంగళూరులో రెయిన్‌క్లౌడ్ టెక్నాలజీస్, బిట్‌బైటెక్ సొల్యూషన్, మైల్‌స్టోన్ టెక్నాలజీస్‌లో కేంద్రాలు ఏర్పాటు చేశాం. కంప్యూటర్ ఆధారిత పరీక్ష కావడంతో కంప్యూటర్లు, అంతర్జాలం తదితర సాంకేతిక సదుపాయాలున్న చోట కేంద్రాలు ఏర్పాటు చేశారు.



న్యూస్‌టుడే: పరీక్ష కేంద్రాల వద్ద సమస్యలు ఎదురైతే ఎవరికి ఫిర్యాదు చేయాలి. సహాయకేంద్రం ఏమైనా ఏర్పాటు చేశారా?

డీఈవో: విద్యాశాఖ కార్యాలయంలో సహాయ కేంద్రం ఏర్పాటు చేశాం. ముగ్గురు అధికారులను నియమించాం. ఏడీ నాగరాజు, పర్యవేక్షకులు ఆదినారాయణ, జూనియర్ అసిస్టెంట్ అనిల్‌నాయక్ సహాయ కేంద్రంలో అందుబాటులో ఉంటారు. సమస్యలపై 9494836875, 9059693676 చరవాణి నంబర్లను సంప్రదించవచ్చు. హాల్‌టికెట్‌లో ఫొటో సక్రమంగా రాకపోతే కేంద్రంలోనే డిపార్ట్‌మెంట్ అధికారిని సంప్రదించవచ్చు.

స్వచ్ఛతా హీ సేవలో అనంతకు పురస్కారం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: స్వచ్ఛతా హీ సేవ-2024 పక్షోత్సవాల నిర్వహణలో జిల్లాకు రాష్ట్ర స్థాయి మొదటి అవార్డు దక్కింది. ఈ విషయాన్ని కలెక్టర్ వినోద్‌కుమార్ ప్రకటించారు. జిల్లాలో గ్రామాల్లో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహిస్తున్నామన్నారు. గత నెల 13 నుంచి అక్టోబరు 1 దాకా పక్షోత్సవాలు జరిపాం. గాంధీ జయంతిని పురస్కరించుకుని ఈనెల 2న స్వచ్ఛభారత్ దివస్ నిర్వహిస్తామన్నారు. 2017 నుంచి ప్రతి ఏటా ఈ కార్యక్రమాలు సాగుతున్నాయి. ఈ దఫా స్వభావ్ స్వచ్ఛత- సంస్కార్ స్వచ్ఛత అనే ఇతివృత్తం ఆధారంగా పలు సేవా పనులు చేస్తున్నామన్నారు. ప్రధానంగా 3 కీలక అంశాల ప్రతిపాదికన నిర్వహిస్తున్నాం. స్వచ్ఛతా భాగీదారీ, సంపూర్ణ స్వచ్ఛత, సఫాయి మిత్రా సురక్ష శిబిర్ అంశాలే కీలకమన్నారు. ఇందులో స్వచ్ఛత మే జన్ భాగీదారిపై రాష్ట్ర స్థాయిలో తొలి బహుమతి లభించిందని కలెక్టర్ చెప్పారు.

రానున్న ఐదు రోజుల్లో తేలికపాటి వర్షాలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: రానున్న ఐదు రోజుల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో చిరుజల్లులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని రేకులకుంట వాతావరణ కేంద్రం శాస్త్రవేత్తలు విజయ్‌శంకర్ బాబు, నారాయణస్వామి తెలిపారు. వచ్చే ఐదు రోజులు పగటి ఉష్ణోగ్రతలు 34.0 నుంచి 38.2 డిగ్రీలు గానూ, రాత్రికి 21.8 నుంచి 24.4 డిగ్రీలుగా నమోదయ్యే సూచనలు ఉన్నాయన్నారు. నైరుతి దిశగా గాలులు తీవ్రత గంటకు 7 కి.మీ. వేగంతో వీస్తాయన్నారు. ఉదయం పూట గాలిలో తేమ 82 శాతం, మధ్యాహ్నం 42 శాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు.



పోస్టు ఒక్కటే.. మలుపులు ఎన్నో!

● క్రీడా కోటాలో గందరగోళం ● గ్రూపు-4 పోస్టుల భర్తీ తీరు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఏపీ పబ్లిక్ సర్వీసు కమిషన్(ఏపీపీఎస్సీ) గ్రూపు-4 పోస్టుల భర్తీ వ్యవహారంలో జిల్లా అధికార యంత్రాంగం తీరు ఒక అడుగు ముందుకు... మూడు అడుగులు వెనక్కి అన్న చందంగా మారింది. ప్రభుత్వం జారీ చేసిన స్పష్టమైన జీవో.. మెమోలు ఉన్నా నిర్దిష్ట నిర్ణయాలు తీసుకోవడంలో ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తుండటంతో అభ్యర్థుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. క్రీడా కోటాలో కేటాయించిన పోస్టు భర్తీలో భిన్న నిర్ణయాలు.. అభిప్రాయాలు ఎందుకు తలెత్తాయో అంతుచిక్కడం లేదు. గడిచిన తొమ్మిది మాసాల్లో ఎన్నెన్నో మలుపులు తిప్పారు. ఒక స్పష్టమైన నిర్ణయాన్ని తీసుకోవడం లేదు. తాజాగా.. ఈ బాగోతం మళ్లీ మొదటికే రావడం గమనార్హం. 2021, డిసెంబరులో 63 కంప్యూటర్ కం జూనియర్ అసిస్టెంటు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది. పేపర్-1,2 ద్వారా 300 మార్కులకు రాత పరీక్ష నిర్వహించారు. కనీసం 40 శాతం(120 మార్కులు) మార్కులు వచ్చిన అభ్యర్థులే అర్హత పొందినట్లు భావిస్తారు. 63 పోస్టుల్లో.. ఒకటి క్రీడా కోటా, మరో మూడు దివ్యాంగుల కోటా కింద భర్తీ చేయాల్సి ఉంది. ఈఏడాది జనవరిలో 61 పోస్టులను భర్తీ చేశారు. వాటి వ్యవహారంలోనూ వివాదం లేకపోలేదు. రెండు దఫాలుగా ఎంపిక జాబితా రివైజ్డ్ అయింది.

'శాప్' సిఫార్సే కీలకం

క్రీడా కోటా కింద పోస్టు భర్తీ వ్యవహారంలోనూ తీవ్ర జాప్యం సాగుతోంది. జీవో 74 ప్రకారం రాత పరీక్షలో కనీసం 40 శాతం(300/120) మార్కులు పొందిన అభ్యర్థుల జాబితాను మాత్రమే క్రీడా కోటా కింద ప్రాధాన్యత నిర్ధారణ కోసం ఏపీ క్రీడా ప్రాధికారత సంస్థ(శాప్)కు పంపాలి. దీన్ని ధిక్కరిస్తూ.. తొలుత 1:2 కింద ఇద్దరి పేర్లను శాప్‌కు పంపించారు. అభ్యర్థి క్రీడా ధ్రువీకరణ పత్రాలు ఇవ్వలేదు. ఇచ్చిన ఒక అభ్యర్థి పత్రాలను మాత్రమే శాప్‌కు పంపించారు. తర్వాత ఈ ఏడాది జనవరి 31న క్రీడా పత్రాలను పంపించాలని నిర్దేశిత అభ్యర్థులకు సమాచారం పంపించారు. అప్పట్లో నలుగురు మాత్రమే పత్రాలను పంపారు. వీటిని మళ్లీ శాప్‌కు పంపారు. దీనిపై ఏ నిర్ణయం తీసుకోలేదు. మళ్లీ ఈనెల 3న కలెక్టరేట్‌కు విద్యార్హత, క్రీడా పత్రాలనుతీసుకుని రావాలని 15 మందికి సమాచారం పంపారు. సదరు 15 మందిలో తొలిసారి పంపిన అభ్యర్థి పేరు లేదు. కంప్యూటర్ పరీక్ష ఫెయిల్ కావడం, క్రీడా పత్రాలు లేని ఓ అభ్యర్థి పేరు ఉండటం విశేషం. రాత పరీక్షలో కనీసం 40 శాతం మార్కులు పొందని వారు, కాలం చెల్లిన క్రీడా పత్రాలు కల్గిన వారి పేర్లు ఉన్నాయి.

నిబంధనల ప్రకారం భర్తీ చేస్తాం..

గ్రూపు-4 క్రీడా కోటా కింద ఉన్న పోస్టుల భర్తీ ప్రభుత్వ ప్రకారం భర్తీ చేస్తాం. అన్నింటినీ పక్కాగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటాం. ప్రతిభావంతులకు న్యాయం చేస్తాం. నిబంధనల ప్రకారం ముందుకెళ్తాం.

- డాక్టర్ వినోద్‌కుమార్, కలెక్టర్

శతాధిక వృద్ధురాలి జన్మదిన వేడుక



కూతుళ్లతో తిమ్మక్క

మడకశిర గ్రామీణం, గుడిబండ, న్యూస్‌టుడే: గుడిబండ మండలం శంకరగల్లు గ్రామానికి చెందిన తిమ్మక్కకు 2023 నవంబరు 11కు వందేళ్లు పూర్తయ్యాయి. ఈమె భర్తపేరు హనుమంతప్ప పదేళ్ల క్రితం మృతిచెందారు. తిమ్మక్క, హనుమంతప్ప దంపతులకు 12 మంది సంతానం. ఆరుగురు మగ, 6మంది ఆడ పిల్లలు. వీరికి 30 మంది సంతానం. ప్రస్తుతం పెద్ద కుమారుడికి 85 సంవత్సరాలు. తిమ్మక్కకు ప్రస్తుతం 101 సంవత్సరాలు. అయినా ఒకరిపై ఆధారపడకుండా అన్ని పనులు సొంతంగా చేసుకుంటుంది.

ఆదరణ చిట్‌ఫండ్ నిర్వాహకుల ఆస్తుల జప్తు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రజల నుంచి ఫిక్స్‌డ్ డిపాజిట్ల పేరిట డబ్బులు సేకరించి, వాటి మెచ్యూరిటీ కాలం ముగిసినా వెనక్కి చెల్లించకపోవడంతో నగరంలోని 'ఆదరణ చిట్ ఫండ్స్' నిర్వాహకులకు సంబంధించిన ఆస్తులను ప్రభుత్వం అటాచ్‌మెంట్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి కుమార్ విశ్వజిత్ పేరిట ఉత్తర్వులు వెలువడ్డాయి. చిట్ ఫండ్ వ్యవస్థాపకుడు రామకృష్ణ, అతని భార్య వైస్ చైర్‌పర్సన్ తెలకశాల రితో పాటు, తండ్రి అశ్వర్థకు చెందిన స్థిర, చర ఆస్తులను అటాచ్ చేశారు. వీరిలో రామకృష్ణ పేరు మీద ఉన్న భూములు, కార్లు, బ్యాంకు బ్యాలెన్సులు రూ.1,41,78,724, తెలకశాల పేరున ఉన్న వ్యవసాయ భూములు, అనంతపురం, హిందూపురంలో ఉన్న ఆస్తులు, బ్యాంక్ బ్యాలెన్సులు మొత్తం రూ.1,94,19,190, తండ్రి అశ్వర్థ పేరు మీదున్న రూ.5,92,000ల వ్యవసాయ భూమి, పాలిటెక్నిక్ కళాశాల బ్యాలెన్సు రూ.4,79,754 వెరసి ఆస్తుల విలువ మొత్తం రూ.3,46,69,669లను అటాచ్ చేశారు. నగరంలో పలువురి వద్ద నుంచి ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో ప్రజల నుంచి డిపాజిట్లు చేశారు. వాటికి మెచ్యూరిటీ తీరినా తిరిగి చెల్లించలేదు. 2022 ఆగస్టులో పలువురు డిపాజిటర్లు నగరంలోని వన్‌టౌన్, టూటౌన్ పోలీస్‌స్టేషన్లలో ఆదరణ చిట్ ఫండ్ నిర్వాహకుల పైనా ఫిర్యాదులు చేశారు.

బసవతారకం ఆస్పత్రిలో మహిళా రోగులకు ఉచిత కన్సల్టేషన్

బంజారాహిల్స్: బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో అక్టోబరు 1 నుంచి 20 వరకు మహిళా క్యాన్సర్ రోగులకు ఉచిత కన్సల్టేషన్ ఉంటుందని ఆసుపత్రి వర్గాలు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపాయి. అక్టోబర్ నెలను రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో 'స్క్రీనింగ్ ప్రోగ్రామ్ ఫర్ ఉమెన్' పేరిట ఈ సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. పనిదినాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కన్సల్టేషన్ ఉంటుందని, మ్యామోగ్రామ్ పరీక్షల్లో 25 శాతం రాయితీ, ఇతర పరీక్షల్లో 10 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఫోన్‌నం.040- 23551235, 23550967లను సంప్రదించవచ్చని సూచించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



ఎంపికయిన విద్యార్థులతో పీడీ నాగరాజు

అనంతపురం (క్రీడలు), ఆత్మకూరు: రాష్ట్ర పాఠశాల క్రీడల అండర్-17, 19 విభాగాల్లో జరిగే ఈత పోటీలకు అనంత లక్ష్మీ పాఠశాల విద్యార్థులు పలువురు ఎంపికయ్యారు. ఇటీవల శ్రీకాకుళంలో జరగనున్న ఈ పోటీలకు మొత్తం 8 మంది ఆ పాఠశాల నుంచి ఎంపిక కావడం విశేషం. అండర్-17 విభాగంలో పి. యశస్విని, సి.స్మరణ, శిరీషలు, బాలుర విభాగంలో ఈశన్, ప్రమేయ్, అండర్-19 బాలికల విభాగంలో కీర్తన, రెడ్డి జ్యోత్స్న, రిషితలు ఎంపికయ్యారు. క్రీడాకారులను పాఠశాల ఛైర్మన్ అనంతరాముడు, డీన్ పీవీ నరసింహారావులు అభినందించారు.

అండర్-19 హాకీ రాష్ట్ర స్థాయి పోటీలకు ..

ఆత్మకూరు మండలం సనప జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అండర్-19 హాకీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పీడీ నాగరాజు తెలిపారు. మంగళవారం అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చూపారన్నారు. అండర్-19 విభాగంలో నందకిషోర్, ప్రతాప్, పవన్ కుమార్, నవనీత, శైలజ, రజిత, జ్యోష్ణ, భారతి, సమంత ఎంపికయ్యారన్నారు. వీరు కాకినాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనబోతున్నట్లు చెప్పారు.

మహాత్మాగాంధీ లీడర్‌షిప్ అవార్డుకు ఎమ్మెల్యే ఎంపిక



లండన్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న అమిలినేని

కళ్యాణదుర్గం (గ్రామీణం), న్యూస్‌టుడే: దేశంలో నిర్మాణ రంగం, సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్న ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్ చైర్మన్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మహాత్మాగాంధీ లీడర్‌షిప్ అవార్డుకు ఎంపికయ్యారు. ఇందులో భాగంగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రతిష్ఠాత్మకమైన లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ విశ్వవిద్యాలయాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. అక్కడున్న బదులు బంటీనన రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. 2న గాంధీ జయంతి సందర్భంగా ఎన్నారై వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ మ్యూజియంలో గ్లోబల్ ఇండియన్స్ వారు అందజేసే ప్రతిష్ఠాత్మకమైన మహాత్మాగాంధీ లీడర్‌షిప్ అవార్డును ఎమ్మెల్యే అందుకోనున్నారు. ఎంచుకొన్న రంగాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించిన, సమాజానికి విశిష్ఠ సేవలు అందించిన 125 మందిని పైగా ఈ అవార్డుకు ఎంపిక చేశారు. అవార్డుకు ఎంపికపై నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ప్రైవేటు మద్యం దుకాణాలకు ఆహ్వానం



వివరాలను వెల్లడిస్తున్న డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ కమిషనర్ మునిస్వామి, ఈఎస్ రామమోహన్ రెడ్డి, ఏఈఎస్‌లు శ్రీరామ్, రేవతీ సుబ్రహ్మణ్యం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నూతన అబ్కారీ విధానం.. 2024కి సంబంధించి రాష్ట్రంలో నోటిఫికేషన్ విడుదలైనట్లు ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య తెలిపారు. ఆయన మంగళవారం నగరంలోని జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. నూతన విధానం ప్రకారం దుకాణాల అనుమతుల కోసం లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తామన్నారు. ఇందులో పాల్గొనడానికి రూ.2లక్షల (తిరిగి చెల్లించని) రుసుముతో దరఖాస్తు చేసుకోవాలి.

దరఖాస్తు చేసుకునేది ఎలా?

మద్యం దుకాణాలు దరఖాస్తు చేసుకోవడానికి మూడు పద్ధతులు అనుసరించవచ్చు. ఆన్‌లైన్ పద్ధతి, హైబ్రిడ్ పద్ధతి, ఆఫ్‌లైన్ పద్ధతుల్లో దరఖాస్తులు పంపవచ్చు. 'హెచ్‌పీఎఫ్ఎస్‌ప్రాజెక్ట్.కామ్' అనే ఆన్‌లైన్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్‌లో చేసుకునేవారు వారి పేరు, గుర్తింపు కార్డు, పాస్‌పోర్టు సైజు ఫొటో, చిరునామా, తదితర వివరాలు నమోదు చేసి, రుసుమును ఆన్‌లైన్ ద్వారానే చేయవచ్చు. హైబ్రిడ్ పద్ధతిలో వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసి రుసుము చెల్లింపులు 'ఈ చలానా' సంఖ్యను జనరేట్ చేసుకుని స్టేట్ బ్యాంకు బ్రాంచిల్లో చెల్లించవచ్చు. అలాగే ఆఫ్‌లైన్‌లో డిమాండ్ డ్రాఫ్ట్ బ్యాంకు నుంచి తీసుకుని జిల్లాలోని ఏ ఎక్సైజ్ స్టేషన్‌లోనైనా సమర్పించవచ్చు. ఈ డీడీ ఏపీలో ఉన్న బ్యాంకుల్లో మాత్రమే డ్రా చేయాలి. డిమాండ్ డ్రాఫ్టులు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి (డీపీఈవో) పేరు మీద తీయాలి.

లక్కీ డ్రా తీసే ప్రదేశాలు ఇవి

ఈ నెల 9 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. లాటరీ 11న తీస్తారు. అనంతపురం జిల్లాకు సంబంధించి లాటరీని కలెక్టరు కార్యాలయంలోని రెవెన్యూ భవనం, శ్రీసత్యసాయి జిల్లాలో పుట్టపర్తిలోని గణేశ్ కూడలిలో సాయి ఆరామం ఫంక్షన్ హాల్లో ఉదయం 8 గంటలకు ప్రారంభిస్తారు. లక్కీ డ్రాలో ఎంపికైన వారు 'ఆయా మండలాలు, పట్టణాలకు కేటాయించిన 'రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్'లో ఆరో వంతు చెల్లించాలి.

నిర్మాణాల కూల్చివేతలో 10 మందిపై కేసు

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురం వద్ద సోమవారం నిర్మాణాలను హిటాచీ యంత్రంతో కూల్చివేసిన ఘటనపై మంగళవారం ధర్మవరం 1వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. తమకు చెందిన నిర్మాణాలను అక్రమంగా కూల్చివేశారని ఎలక్ట్రికల్స్ అండ్ ప్లంబర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సురేంద్ర ఫిర్యాదు చేశారు. ఈ మేరకు భాజపా నాయకులు గొడుగు నాగరాజు, సోమశేఖర్, ఎం.నాగరాజుతో పాటు ఎలక్ట్రికల్స్ అండ్ ప్లంబర్స్ అసోసియేషన్‌లోని మరో వర్గానికి చెందిన గోవిందరాజులు, బాబావలీ, తాజుద్దీన్, రమేష్, వినోద్, అంజనేయులు, రాముపై కేసు నమోదు చేసినట్లు 1వ పట్టణ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు.


ధర్మవరం పట్టణం: ప్లంబర్స్ నిర్మించుకున్న పునాదులు, షెడ్లను కూల్చివేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. బాధితులకు ఆర్థిక నష్టం జరిగిందని తెలిపారు.

అడిగినంత ఇవ్వకపోతే అంతుచూస్తా..

కళ్యాణదుర్గంలో వైద్యురాలిని బెదిరించిన ఆగంతుకుడు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రైవేట్ క్లినిక్‌లో ఉన్న వైద్యురాలిని డబ్బు కోసం గుర్తు తెలియని వ్యక్తి బెదిరించిన ఉదంతం ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ సంఘటన కళ్యాణదుర్గం పట్టణంలో తీవ్ర కలకలం రేపింది. ఈ మేరకు బాధితురాలు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు, బాధితురాలు తెలిపిన మేరకు వివరాలు.. మూడ్రోజుల కిందట సాయంత్రం వైద్యురాలు క్లినిక్‌లో ఉన్న సమయంలో ఆగంతకుడు ముసుగు వేసుకొని ఆమె గదిలోకి వచ్చాడు. ఆమెను కుర్చీలో ప్లాస్టర్‌తో కట్టేసి డబ్బు ఇవ్వకపోతే నీకథ చూస్తానంటూ బెదిరించాడు. ఈ విషయం బయటకు చెబితే చంపేస్తానని హెచ్చరించాడు. తనకు కోటి రూపాయలు ఇవ్వాలని బెదిరించాడని, కొద్ది రోజుల్లో వస్తానని డబ్బు సిద్ధం చేసుకోవాలని చెప్పి జారుకున్నాడు. కొంతసేపటికీ వైద్యురాలు కుర్చీలో నుంచి కింద పడగానే క్లినిక్‌లో ఉన్న సిబ్బంది, పక్క దుకాణంలో ఉన్నవారు అక్కడికి చేరుకొని వివరాలు అడిగారు. తనను ఓ వ్యక్తి డబ్బు కోసం బెదిరించాడని వైద్యురాలు తెలిపారు. ఆ తర్వాత కుటుంబ సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు. మంగళవారం పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే సీఐ వెంకటరమణ సిబ్బందితో ప్రైవేట్ క్లినిక్‌ను పరిశీలించారు. ఎక్కడా నిఘా నేత్రాలు లేకపోవడంతో పలుచోట్ల ఆరా తీశారు. అక్కడే ఉన్న పలు దుకాణాదారుల నుంచి వివరాలు తెలుసుకొన్నారు. రాయదుర్గంలోని బంధువుకు చెందిన వ్యక్తి వచ్చి తనను బెదిరించినట్లు బాధితురాలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు సీఐ వివరించారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి



కిష్టప్ప

చాలకూరు(సోమందేపల్లి), న్యూస్‌టుడే: వ్యవసాయ పంటల సాగు చేస్తూ తమ కుటుంబాన్ని పోషించుకొంటున్న రైతు చివరకు ఆ పంట పొలంలోనే ప్రాణాలు విడిచిన విషాద ఘటన సోమందేపల్లి మండలం చాలకూరులో మంగళవారం సాయంత్రం చోటుచేసుకొంది. ఘటనకు సంబంధించి ఎస్సై రమేశ్‌బాబు చెప్పిన వివరాలిలా.. రైతు జి.కిష్టప్ప(56)కు మెట్ట పొలం రెండున్నర ఎకరాలు ఉండగా బోరు బావి తవ్వించుకోగా పుష్కలంగా నీరు లభ్యమయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులతో కలసి వరి, మల్బరీ, మొక్కజొన్న సాగు చేస్తూ, మంచి దిగుబడులు సాధిస్తూ తమ కుటుంబాన్ని పోషించుకొంటున్నారు. ఇరువురు కుమార్తెలకు వివాహాలు చేశారు. రోజు లాగే మంగళవారం సాయంత్రం పంటకు నీరు పెట్టడానికి బోరుబావి వద్ద ఉన్న స్టార్టర్ పెట్టెలో స్విచ్‌ను వేయగా రైతు ఒక్కసారిగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. సమీపంలోనే మల్బరీ ఆకు కోస్తున్న కుమారుడు వెంకటేశులు తన తండ్రి బోరుబావి వద్ద నుంచి రాలేదని వెళ్లి చూసి కేకలు వేస్తూ రోదించాడు. చుట్టుపక్కల రైతులు, పెదనాన్న కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొన్నారు. ఈ సమాచారంతో భార్య రామాంజనమ్మ, కుమార్తెలు లింగమ్మ, అశ్వని చేరుకొని బోరున విలపించారు. ఎస్సై ఆధ్వర్యంలో ఏఎస్సై మురళీమోహన్ తమ సిబ్బందితో కలసి ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై వివరించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

ముగ్గురికి తీవ్ర గాయాలు



బొమ్మన్న

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: రాయదుర్గం-కణేకల్లు ప్రధాన రహదారిలోని టి.వీరాపురం గ్రామ సమీపాన దొణ గంగమ్మ ఆలయం వద్ద మంగళవారం ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతిచెందగా మరో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన మేరకు వివరాలిలా.. విడపనకల్లు మండలం పాల్తూరుకు చెందిన బొమ్మన్న (55), ఆయన భార్య సత్యమ్మ కర్ణాటకలోని గౌరసంద్రం మారెమ్మ ఆలయంలో నెల పరుష ఉత్సవాల్లో పాల్గొని ద్విచక్ర వాహనంలో వస్తున్నారు. అదే సమయంలో టి.వీరాపురం గ్రామానికి చెందిన హెచ్.ఆంజనేయులు, అతడి స్నేహితుడు గురుస్వామిలు ద్విచక్ర వాహనంలో రాయదుర్గం వెళ్తున్నారు. రెండు ద్విచక్ర వాహనాలు దొణ గంగమ్మ ఆలయం వద్ద ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో బొమ్మన్న మృతి చెందగా తీవ్రంగా గాయపడిన ముగ్గురిని రాయదుర్గం తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు ప్రాథమిక చికిత్సలు అందించి మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రాయదుర్గం సీఐ జయనాయక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రాయదుర్గం

• రాయదుర్గం • కళ్యాణదుర్గం • ఉరవకొండ

ప్రపంచానికి మార్గదర్శకుడు మహాత్మాగాంధీ

ఉరవకొండ, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా జాతిపిత మహాత్మాగాంధీ అనుసరించిన శాంతి, అహింస నేటికీ అనుసరణీయమైనవని ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్ముడి చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. గాంధీ ప్రపంచానికి మార్గదర్శకులుగా నిలిచారని కొనియాడారు. ఎన్ఎస్ఎస్ పీవోలు వెంకటరాముడు, పరమేశ్, ఉప ప్రిన్సిపల్ మస్తానప్ప, అధ్యాపకుడు అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: సైబర్ నేరాలతో అప్రమత్తంగా ఉండాలని ఎస్‌వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జయరామిరెడ్డి సూచించారు. మంగళవారం ఎస్‌వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్‌శాఖ ఆధ్వర్యంలో ఇన్ఫిన్స్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ విజయ్ కిషోర్, మహేష్‌కుమార్‌లు సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కల్పించారు. మనకు తెలియకుండా నేరాలు జరుగుతున్నాయని, వాటి గురించి అవగాహన ఉంటే ఎదుర్కొనవచ్చని వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శైలజరాణి, సుధాకర్, కవిత, జయమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జయరామరెడ్డి

ఆలయ అభివృద్ధికి పాటుపడండి


ఉరవకొండ: పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి పాటుపడాలని ఈవో రమేశ్‌బాబును షెక్షానుపల్లి పంచాయతీ ప్రజలు కోరారు. ఇటీవల ఈవోగా బాధ్యతలు తీసుకున్న నేపథ్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. పెద్దసంఖ్యలో భక్తులు వస్తుంటారని, అన్ని సదుపాయాలు కల్పించే దిశగా చొరవ చూపాలన్నారు.

వరద బాధితులకు విద్యార్థుల విరాళం

వజ్రకరూరు, న్యూస్‌టుడే: మండలంలోని కొనకొండ్ల గ్రామానికి చెందిన వివేకానంద పాఠశాల విద్యార్థులు... విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి రూ.30,020ను ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా అందజేశారు. ఈమేరకు మండల విద్యాశాఖ అధికారి ఎర్రిస్వామికి చెక్కు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, విద్యార్థులను ఎంఈఓ అభినందించారు.

డీఎల్‌డీఓ సేవలు మరువలేనివి...

గుమ్మఘట్ట : డీఎల్‌డీఓ శంకర్ గుమ్మఘట్ట ప్రత్యేకాధికారిగా చేసిన సేవలు మరువలేనివి, ఏపీడీగా ఉపాధి హామీలో ఆయన ఉన్న సమయంలో మంచి గుర్తింపు సంపాదించుకున్నారని ఎంపీడీఓ నరసింహమూర్తి పేర్కొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో డీఎల్‌డీఓ శంకర్‌ను సిబ్బంది అందరూ సన్మానించారు.


కళ్మేమఠం ఉన్నత పాఠశాల అదనపు గదుల దుస్థితి

పూర్తికాని బడులు

31 పాఠశాలల్లో సమస్య తీవ్రం

ఇబ్బందుల్లో విద్యార్థులు

రాయదుర్గం, న్యూస్‌టుడే: పట్టణం, మండలంలో రెండవ దశ నాడు-నేడు పనులు అర్ధాంతరంగా ఆగిపోవటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అదనపు గదులు పూర్తికాక తరగతి గదుల్లో స్థలాలు చాలక ఇరుకుగా విద్యార్థులు చదువులు కొనసాగించాల్సి వస్తోంది. దసరా సెలవుల్లోనైనా పూర్తి చేయాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.


మఠంలో చదువుతున్న విద్యార్థులు

ఇక్కడంతా కష్టాలే..

- రాయదుర్గం పట్టణంలోని కళ్మేమఠం ఉన్నత పాఠశాలలో గదులు పూర్తికాక మఠం గదుల్లో అరకొర సౌకర్యాల మధ్యవిద్యార్థులు విద్యనభ్యసించాల్సి వస్తోంది.
- మారెమ్మగుడి రోడ్డులోని ఆదర్శ పాఠశాల, బాలగంగాధర తిలక్ బాలికల ఉన్నత పాఠశాలలో కిక్కిరిసిన విద్యార్థినులతో విద్యార్థులు విద్యనభ్యసించాల్సి వస్తోంది.
- ఆదర్శ పాఠశాలలో వరండాలో చదువులు నేర్చుకోవాల్సి వస్తోంది.
- కొన్ని పాఠశాలల్లో మరుగుదొడ్లు, విద్యుత్తు సౌకర్యం, తాగునీటి సౌకర్యం, ఫర్నిచర్స్, పెయింటింగ్‌లు, మరమ్మతులు, గ్రీన్ చాక్ బోర్డులు, ప్రహరీగోడల నిర్మాణాలు పూర్తి కావాల్సి ఉంది.

రూ.9.24 కోట్లతో పనులు

గత వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాయదుర్గం పట్టణం, మండలంలో అదనపుగదుల నిర్మాణాల కోసం రూ.9.24 కోట్లు మంజూరు కాగా గత ఏడాదిగా బిల్లులు సక్రమంగా మంజూరు కాకపోవటంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. ఇప్పటి వరకు కేవలం రూ.3.15 కోట్ల బిల్లులు మాత్రమే మంజూరయ్యాయి. ఇంకా రూ.6.08 కోట్లు రావాల్సి ఉంది. గత ప్రభుత్వ హయాంలో మున్సిపల్ కౌన్సిలర్లు, వైకాపా నాయకులు, పాఠశాల కమిటీ అధ్యక్షులు నాడు-నేడు పనులు చేజిక్కించుకుని సకాలంలో పూర్తి చేయకపోవటంతో ప్రస్తుతం అర్ధాంతరంగా ఆగి విద్యార్థులకు శాపంగా మారాయి.

త్వరలో మంజూరయ్యే అవకాశం

నాడు-నేడుకు సంబంధించిన బిల్లుల మంజూరుపై ఉన్నతాధికారులకు వీడియో కాన్ఫరెన్స్‌లలో విజ్ఞప్తి చేస్తున్నాం. ఉన్నతాధికారులు త్వరలో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నిధులు మంజూరు కాగానే పనులు వేగవంతానికి చర్యలు తీసుకుంటాం.

-వెంకటరమేష్, ఎంఈవో, రాయదుర్గం


కణేకల్లు: ప్రశంసా పత్రాలు అందుకొన్న విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

శాస్త్రీయ దృక్పథంతో ముందడుగు వేయాలి

కళ్యాణదుర్గం : ప్రతి విద్యార్థి శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షుడు మల్లికార్జున, నియోజకవర్గ కన్వీనర్ తిమ్మారెడ్డి సూచించారు. మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయి చెకుముకి పరీక్షలు జరిగాయి. వివిధ మండలాల నుంచి 20 పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయులు గంధం శ్రీనివాసులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జగన్నాథ్ ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించారు.

కణేకల్లు : విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకొని భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల పజ్లున్నీసా బేగం, హెచ్‌ఎంలు మల్లికార్జున, సీఆర్‌ఎంటీ, జేవివి మండల కన్వీనర్ రాజేష్ ఆకాంక్షించారు. బాలుర ఉన్నత పాఠశాలలో చెకుముకి ప్రతిభా పరీక్షలు నిర్వహించి విజేతలు ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఉరవకొండ: విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే సైన్సు సంబంధ అంశాలపై ఆసక్తి పెంచుకుని రాణించాలని ఎంఈవో ఈశ్వరప్ప, హెచ్‌ఎంలు నాగమంజుల, మల్లికార్జున, గణిత ఉపాధ్యాయుడు, జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు వెంకట పేర్కొన్నారు. మంగళవారం జవివే ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహించారు. 18 పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. సైన్సు అంశాలపై ప్రతిభా పరీక్షను నిర్వహించారు.

మృతుడు బీటెక్ విద్యార్థి


కళ్యాణ్‌కుమార్

ధర్మవరం, న్యూస్‌టుడే: రాప్తాడు రైల్వే గేటు సమీపంలో ఆదివారం రాత్రి రైలు కింద పడి మృతి చెందిన యువకుడు రాయదుర్గం మండలం కెంచానపల్లికి చెందిన బీటెక్ విద్యార్థి కళ్యాణ్‌కుమార్ (20)గా రైల్వే పోలీసులు గుర్తించారు. తన కుమారుడు కనిపించడం లేదని కళ్యాణ్‌కుమార్ తండ్రి పాండు అనంతపురం 1వ పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. రాప్తాడు రైల్వేగేటు సమీపంలో ఒక యువకుడు రైలు కిందపడి మృతి చెందాడని సీఐ రాజేంద్రనాథ్ తెలిపారు. ధర్మవరం రైల్వే హెడ్‌కానిస్టేబుల్ షణ్ముఖరెడ్డికి సమాచారం అందించారు. ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న పాండు చెందింది తన కుమారుడు కళ్యాణ్‌కుమార్‌గా గుర్తించారు. అనంతలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ రెండో ఏడాది చదువుతున్నాడని, సబ్జెక్టులు తప్పడంతో కొంతకాలంగా మానసికంగా ఆందోళన చెందుతుండేవాడని తెలిపారు. ఈ దశలో జీవితంపై విరక్తి చెంది రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడని ధర్మవరం రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం

కంబదూరు, న్యూస్‌టుడే: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు మండలంలోని రాళ్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మారెప్ప, ములకనూరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు విజయ్‌కుమార్‌ను మండల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంఈఓ- 2 మదన్‌మోహన్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తహసీల్దారు బాలకిషన్, ఎంపీడీఓ సాల్మన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ, మండల ఉపాధ్యాయ బృందం అవార్డు గ్రహీతలను దుశ్శాలువా, పూల మాలతో సత్కరించారు.


కుందుర్పి: ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం వరలక్ష్మి, పీడీ మహేష్

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

కుందుర్పి, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు మండలంలోని తెనగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం వరలక్ష్మి, పీడీ మహేష్ తెలిపారు. పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న శివాజీ అండర్ 14 విభాగంలో, పదో తరగతి చదువుతున్న హరిప్రసాద్ అండర్ 17 బాలుర విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు.

బ్రహ్మసముద్రం: రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు బ్రహ్మసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు చంద్రమౌళి, పీఈటీ ఇబ్రహీం తెలిపారు. పాఠశాలలో 10వ తరగతి చదవుతున్న జి.శివలింగమ్మ 1500 మీటర్ల పరుగు పందెంలో జిల్లా స్థాయిలో రెండో స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది.

రాయదుర్గం పట్టణం: జిల్లా స్థాయిలో జరుగుతున్న పాఠశాల క్రీడలకు దుర్గం విద్యార్థులు పాల్గొంటున్నట్లు క్రీడల సమన్వయకర్త నాగేంద్ర తెలిపారు. మంగళవారం పట్టణంలో తాలూకా స్థాయి బాడ్మింటన్, షటిల్ పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. బాడ్మింటన్ అండర్14 బాలుర విభాగంలో వీరవర్ధన్, రఘు, తనిష్‌రాజ్, హేమంత్, ఇషాంత్, నితిన్‌కుమార్, బాలికల విభాగంలో శ్రావణి, హర్షిత, మేఘన, అర్షిత, సాయి శ్రీదీప్తిలు గెలుపొందినట్లు చెప్పారు. అండర్ 17 విభాగం బాలికల్లో గ్లోరి, లిఖిత, అఫ్రిన్, ప్రిన్సి, రిజ్వానా, బాలుర విభాగంలో సెల్వరాజ్, ప్రజ్వల్, పవన్‌కుమార్, మహేశ్, గౌతమ్‌లు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు.

విడపనకల్లు (ఉరవకొండ): విడపనకల్లు మండలం మాళాపురం కేజీబీవీలో చదువుతున్న ముగ్గురు విద్యార్థినులు ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయినట్లు ప్రిన్సిపల్ తులసీప్రియ, రుద్రమ్మ తెలిపారు. అండర్-14 విభాగంలో మహేశ్వరి, అండర్-17 విభాగంలో అమృత, వెంకటలక్ష్మీ ఎంపికైనట్లు ఆమె వివరించారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలి: సీపీఐ

కూడేరు (ఉరవకొండ), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ సూచించారు. కూడేరు మండలం పి.నారాయణపురంలో నాయకులతో కలిసి సోమవారం రాత్రి పల్లెనిద్ర చేపట్టారు. మంగళవారం ఉదయం అక్కడి స్థానికులతో సమావేశమయ్యారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వివిధ రకాల పంటల దిగుబడి ఆశాజనకంగా లేకపోవడంతో రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారని చెప్పారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున, నాయకులు వరప్రసాద్, మలరాయుడు, రవికుమార్ పాల్గొన్నారు.

తెదేపా మద్దతుదారులపై వైకాపా నాయకుల దాడి

గుమ్మఘట్ట, న్యూస్‌టుడే: మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్తలు వన్నూరుస్వామి, చిదాంబరిలపై అదే గ్రామానికి చెందిన వైకాపా నాయకులు నాగేష్, నాగభూషణ, తిప్పేస్వామిలు మంగళవారం దాడికి పాల్పడ్డారు. మంగళవారం అమ్మవారి ఊరేగింపు సందర్భంగా గ్రామ శివారులో ఉన్న కొండకు ప్రజలంతా వెళ్లారు. గతంలో ఇరువురి మధ్య గొడవ కారణంగా మాటా మాటా పెరిగి కొట్టుకున్నారు. అక్కడే ఉన్న గ్రామస్థులు విడిపించి పంపారు. అందులో తెదేపా కార్యకర్త చిదాంబరికి తలకు తీవ్రగాయాలు కాగా, వన్నూరు స్వామికి స్వల్పంగా తగిలాయి. ఇద్దరు రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

బావిలో దూకి వృద్ధురాలి ఆత్మహత్య

విడపనకల్లు (ఉరవకొండ), న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన నారాయణమ్మ (70) కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. మంగళవారం జీవితంపై విరక్తి చెందిన ఆమె.. అదే కాలనీకి సమీపంలో ఉన్న బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతురాలి కొడుకు లింగన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ద్విచక్ర వాహనం ధ్వంసం

బొమ్మనహాళ్: మండలంలోని కొలగానహళ్లి గ్రామంలో సోమవారం అర్ధరాత్రి దాటిన తరువాత గుర్తుతెలియని వ్యక్తులు తెలుగు మహిళా మండలి అధ్యక్షురాలు శ్యామలాదేవి ఇంటి ముందున్న ద్విచక్ర వాహనాన్ని ధ్వంసం చేసినట్లు బాధితులు తెలిపారు. సోమవారం ఉదయం కర్ణాటకలోని హంపీకి వెళ్లి రాత్రి 11 గంటలకు స్వగ్రామానికి వచ్చామని, ఇంటి ముందు ఉంచి నిద్రిస్తున్న సమయంలో ఈ పనిచేశారని, పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

జూదరుల అరెస్టు

కళ్యాణదుర్గం గ్రామీణం: మండలంలోని బోరంపల్లి గ్రామ శివార్లలో పేకాట స్థావరంపై దాడులు చేసి జూదరులను అరెస్టు చేసినట్లు గ్రామీణ పోలీసుస్టేషన్ సీఐలు వంశీకృష్ణ, నీలకంఠేశ్వర తెలిపారు. అందిన సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి దాడులు చేశామన్నారు. తమను చూసి జూదరులు పరుగులు తీయగా వారిని వెంటాడి 10 మందిని పట్టుకొన్నట్లు చెప్పారు. వారి నుంచి 7 ద్విచక్ర వాహనాలు, రూ.90,350 నగదు స్వాధీనం చేసుకొన్నట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసినట్లు వివరించారు.

ప్రమాదకరంగా బోరుబావి



ఉరవకొండ మండలం నింబగల్లులో జగనన్న కాలనీ వద్ద గతంలో బోరు వేశారు. దానిలో నీటి లభ్యత లేని కారణంగా వదిలేశారు. మూతను ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదకరంగా మారింది. ఆ బోరు ఉన్న ప్రదేశంలోనే అంగన్‌వాడీ కేంద్రం ఉంది. చిన్నారులు అక్కడ ఆడుకుంటుంటారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మూత ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. దీనిని పంచాయతీ కార్యదర్శి నాగరాజు దృష్టికి తీసుకెళ్లగా.. బోరుబావికి మూతను ఏర్పాటు చేయిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, ఉరవకొండ**

కంకర రహదారే దిక్కు..



కుందుర్పి మండలం మందలపల్లికి చెందిన సుమారు 20 మంది విద్యార్థులు అపిలేపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నారు. నిత్యం మందలపల్లి నుంచి 2కి.మీ. నడుచుకుంటూ అపిలేపల్లికి వచ్చి వెళ్తున్నారు. గత వైకాపా ప్రభుత్వం నిర్వాకంతో కంకర రోడ్డులో విద్యార్థులు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. అప్పటి ఎమ్మెల్యే ఉషాశ్రీచరణ్ 2021లో మందలపల్లికి తారురోడ్డు వేయడానికి శంకుస్థాపన చేశారు. గ్రామం వరకు కంకర వేసి పనులు నిలిపివేశారు. ఇప్పటివరకు ఆ గ్రామానికి రోడ్డు లేక బస్సులు రావడం లేదు.

- న్యూస్‌టుడే, కుందుర్పి

ప్రతిభావంతులకు ఉపకార వేతనాలు


విద్యార్థులతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ మేనేజరు నాగేంద్ర, సిబ్బంది

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించినట్లు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ మేనేజరు నాగేంద్ర తెలిపారు. మంగళవారం పట్టణంలోని బళ్లారి రోడ్డులో ఉన్న శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కార్యాలయంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మేనేజరు మాట్లాడుతూ మినీ లారీ అసోసియేషన్ యజమానులు, డ్రైవర్ల పిల్లలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 8, 9, 10 చదువుతున్న 100 మందికి ఒక్కొక్కరికి రూ.4 వేలు వంతున ఉపకార వేతనాలు అందజేశారు. మినీ లారీ అసోసియేషన్ యజమానులు, డ్రైవర్ల అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు రాము, జీఎస్‌ఆర్ టమాటా మండి యజమాని రవి, ఫైనాన్స్ కలెక్షన్ మేనేజరు రామాంజనేయులు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ తిమ్మనాయక్ పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్లకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: ఎన్‌సీసీ క్యాడెట్ల శిక్షణ పొందిన విద్యార్థులకు విశ్వవిద్యాలయాలు, ఇతర ఉన్నత విద్య సీట్ల కేటాయింపులో ప్రాధాన్యం ఉంటుందని కమాండింగ్ అధికారి కల్నల్ కులకర్ణి తెలిపారు. మంగళవారం పట్టణంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ రఘురామమూర్తి అధ్యక్షతన ఎన్‌సీసీ క్యాడెట్లను ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా 60 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా 17 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్‌సీసీ క్యాడెట్ల శిక్షణ తీసుకుంటే ఉపయోగాలు వివరించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ సీటీవో కిరణ్, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, అధ్యాపకులు ఫరీసా, బాలనరసింహులు, బాబు, గోవర్ధన్, పాలరాజు, ప్రశాంత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమాండింగ్ అధికారి కల్నల్ కులకర్ణి

బాలుడి చికిత్సకు ఆర్థిక సాయం


కుందుర్పి, న్యూస్‌టుడే: మండలంలోని యర్రగుంట గ్రామానికి చెందిన చెలిమప్ప, అశ్వినిల ఏడాదిన్నర కుమారుడి వైద్యానికి ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు బద్దేనాయక్ ట్రస్టు తరఫున రూ. 30 వేలు మంగళవారం అందించారు. యర్రగుంటకు చెందిన దంపతులకు రెండేళ్ల కిందట కుమారుడు జన్మించాడు. ఇటీవల బాలుడు తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో అనంతపురంలో ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో చూపించగా రెండు కిడ్నీలు ఇన్‌ఫెక్షన్ అయినట్లు వైద్యులు గుర్తించారు.

సజావుగా పింఛన్ల పంపిణీ

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ మండల వ్యాప్తంగా మంగళవారం సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ జరిగింది. ఆయా శాఖల ఉద్యోగులు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి.. తెదేపా నాయకులతో కలిసి అందించారు. ఈ ప్రక్రియ సజావుగా సాగింది. మండల వ్యాప్తంగా 10178 లబ్ధిదారులు ఉండగా 9954 మందికి అందించినట్లు ఈవోపీఆర్డీ చంద్రమౌళి తెలిపారు.

ఎస్ఎస్ ట్యాంకుల్లోకి తాగునీటి పంపింగ్

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ మండలం నింబగల్లు వద్ద ఎస్ఎస్ ట్యాంకుల్లో నీటి పంపింగ్ ఆశాజనకంగా సాగుతోంది. ఇక్కడ మూడు ట్యాంకులు ఉన్నాయి. పెద్ద ట్యాంకు సామర్థ్యం 15 అడుగులు కాగా, ఇప్పటి వరకు 11 అడుగుల మేర నీరు చేరింది. బండల ట్యాంకు సామర్థ్యం 6 మీటర్లకుగాను, రెండు మీటర్లు మేర నిల్వ ఉంది. మూడో ట్యాంకులోకి పంపింగ్ చేయాల్సి ఉంది. వీటి నుంచి పట్టణంతో పాటు ఏడు గ్రామాలకు నీటిని సరఫరా చేస్తారు. రోజుకు 18 లక్షల లీటర్ల మేర వినియోగిస్తారు. ప్రస్తుతం నీటి సరఫరా మెరుగు పడింది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో పది నుంచి పదిహేను రోజులకు ఒకసారి నీరు వచ్చేవి. తెదేపా అధికారంలోకి వస్తే వంద రోజుల్లో సమస్య పరిష్కారం దిశగా చర్యలు చేపడుతామని ఎన్నికల ముందు మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించారు. ఈమేరకు నీటి పంపింగ్‌ను మెరుగు పరిచేలా చర్యలు చేపట్టారు. దీంతో ప్రస్తుతం పట్టణంలో నాలుగైదు రోజులకు ఒకసారి నీరు సరఫరా అవుతున్నాయి. మిగతా రెండు ట్యాంకులు నిండితే సరఫరా మెరుగు పడనుంది. మరో మూడు నెలలకు పైగా హెచ్ఎల్‌సీలో నీటి ప్రవాహం కొనసాగే అవకాశం ఉండటంతో, నిర్దేశిత స్థాయి వరకు ఎస్ఎస్ ట్యాంకుల్లో నీటిని నిల్వ చేసుకోవడానికి అవకాశం ఉంది.


పెద్ద ఎస్ఎస్ ట్యాంకుకు జలకళ

ఎక్సైజ్ సీఐగా హసీనాభాను



కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం ఎక్సైజ్ సీఐగా ఎస్ఎండీ హసీనాభాను మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ సీఐగా పనిచేస్తున్న వెంకట్ పదోన్నతి అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా ఒంగోలుకు వెళ్లారు. అన్నమయ్య జిల్లా రామసముద్రం చెక్‌పోస్టులో పని చేస్తున్న హసీనాను ఇక్కడికి బదిలీ చేశారు.

కంబదూరుకు మహమ్మద్ రఫీ



కంబదూరు: స్థానిక ఎక్సైజ్ పోలీసుస్టేషన్‌లో నూతన సీఐగా మహమ్మద్ రఫీ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న సీఐ టక్కీ-బాషా బదిలీపై కర్నూలు జిల్లా కోయలకుంట్ల పోలీసు స్టేషన్ వెళ్లారు. నూతన సీఐగా మహమ్మద్ రఫీ కర్నూలు జిల్లా నుంచి కంబదూరు పోలీసుస్టేషన్‌కు వచ్చారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి అనుమానాస్పద మృతి

రాయదుర్గం, న్యూస్‌టుడే: స్థానిక పురపాలక సంఘంలో నైట్ వాచ్‌మెన్‌గా పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఎస్.కొల్లారి (43) అనుమానాస్పద స్థితిలో మరణించాడు. పట్టణ సమీపంలోని గౌడ లేఅవుట్‌లో కొంత దూరంలో ద్విచక్రవాహనాన్ని, కొత్తగా నిర్మించిన పక్కాగృహంలో దుర్గంధం మధ్య కుళ్లిన శవాన్ని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు గుర్తించారు. కొల్లారి గత ఆదివారం నుంచి అదృశ్యం కావటంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఆదివారం కొల్లారి కొందరికి గౌడ లేఅవుట్‌లో రీల్ పంపటంతో దాని ఆధారంగా మున్సిపల్ కార్మిక సంఘం నాయకుడు రాము ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు, బీఎస్పీ నాయకుడు హులిగప్ప తదితరులు మంగళవారం ఉదయం గౌడలేఅవుట్ సమీపంలో గాలించారు. గౌడలేఅవుట్‌లో కొండ కింద నిర్మిస్తున్న కొత్త కాలనీ వద్ద కొల్లారి ద్విచక్రవాహనాన్ని కనుగొన్నారు. ఆ తర్వాత దుర్గంధం వస్తున్న ప్రాంతంలో శవాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు శవాన్ని రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించగా బంధువులు డాగ్ స్క్వాడ్ సహాయంతో నిందితులను గుర్తించే దాకా పోస్టుమార్టం చేయనియ్యమని ఆందోళన చేపట్టారు. సీఐ జయనాయక్ తదితరులు పోస్టుమార్టంకు సహకరించాలని నచ్చచెప్పారు. ఈలోగా సమయం మించిపోవటంతో పోస్టుమార్టం బుధవారానికి వాయిదా పడింది. ఈవిషయమై అర్బన్ సీఐ జయనాయక్‌ను వివరణ కోరగా కొల్లారి మృతిపై అనుమానాస్పద కేసును నమోదు చేసి దర్యాప్తు జరుపుతామన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళు శిల్ప, మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీంద్రలు ప్రభుత్వాసుపత్రికి వచ్చి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియచేశారు.


ఆందోళన చేస్తున్న కొల్లారి కుటుంబ సభ్యులు

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి



కార్మికులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

బుక్కరాయసముద్రం: పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారి డా.స్వాతిలక్ష్మి సూచించారు. మంగళవారం ప్రత్యేకాధికారిణి శ్రీదేవి, ఎంపీడీవో తేజోత్స్నతో కలిసి స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. చేతులకు గ్లౌజులు, మాస్కులు ధరించి గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేయాలన్నారు. ప్రతి నెల ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. ఈవోఆర్డీ దామోదరమ్మ పాల్గొన్నారు.

గేట్స్‌కు ఉత్తమ కళాశాల అవార్డు

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిలోని గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల మరో గుర్తింపును సాధించింది. సౌత్‌సెంట్రల్ జోన్ 2024 గాను దిల్లీలో హెడ్‌స్కేల్స్ సంస్థ నిర్వహించిన జాతీయస్థాయి బెస్ట్ ఇంజినీరింగ్ కళాశాలల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించింది. జాతీయ స్థాయిలో గేట్స్ కళాశాలకు 13వ స్థానం దక్కింది. ఉత్తమ కళాశాల అవార్డును ప్లేస్‌మెట్ అధికారి తన్వీర్ అందుకున్నారు. మంగళవారం కళాశాలలో విద్యార్థులు, యాజమాన్యం సంబరాలు చేసుకున్నారు.



అవార్డులతో యాజమాన్య ప్రతినిధులు

పేదల బియ్యంతో వ్యాపారం

● యథేచ్ఛగా సరిహద్దులు దాటిస్తున్న అక్రమార్కులు ● కొరవడిన తనిఖీలు



యాడికి: వాహనంలో తరలిస్తున్న బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు

తాడిపత్రి, న్యూస్‌టుడే: పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం ఉచితంగా రేషన్ బియ్యాన్ని అందిస్తోంది. కొంత మంది అక్రమంగా తరలించి రూ.లక్షలు పోగు చేసుకుంటున్నారు. ఇంటింటికీ తిరిగి ఎంతోకొంత ముట్టజెప్పి బియ్యాన్ని సేకరించి అర్ధరాత్రి వాహనాల్లో ఇతర ప్రాంతాలకు దాటిస్తున్నారు. రెవెన్యూ, పోలీస్ అధికారులకు తెలిసినా పట్టించుకున్న పాపాన పోలేదు. తనిఖీలు తగ్గుముఖం పట్టడంతో తాడిపత్రిలో పెద్దఎత్తున అక్రమార్కులు పుట్టుకురావడం, వందల టన్నుల బియ్యం ఇతర ప్రాంతాలకు తరలుతున్నాయి.

నియోజకవర్గంలో ఇలా..

తాడిపత్రి నియోజకవర్గంలోని పురపాలిక, యాడికి, పెద్దపప్పూరు, తాడిపత్రి, పెద్దవడుగూరు మండలాల్లో పెద్దఎత్తున రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారు. కిలో రూ.15 లెక్కన కొనుగోలు చేసి సేకరిస్తారు. ఒకచోటు నిల్వ ఉంచి బొలేరో, ఐచర్ వాహనాల్లో కర్నూలు జిల్లాల్లోని ప్యాపిలి, బనగానపల్లి, తమిళనాడు వంటి ప్రాంతాలకు తరలిస్తారు. ఆయా ప్రాంతాల్లో రూ.27 లెక్కన అమ్ముతున్నారు. ప్రతి నెల తాడిపత్రి, యాడికి ప్రాంతాల నుంచి సుమారుగా 200 టన్నులకు పైగానే రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారు. గత ఏడాది నుంచి విజిలెన్స్, రెవెన్యూ, పోలీస్ అధికారులు దాడులు నిర్వహించి ఎలాంటి కేసులు నమోదు చేసిన దాఖలాలు లేవు.

పోలీసులతో కలిసి దాడులు నిర్వహిస్తాం

- రజాకవలి, తహసీల్దార్, తాడిపత్రి

తాడిపత్రి ప్రాంతంలో రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారనే విషయం తమ దృష్టికి వచ్చింది. పోలీసులకు సమాచారం అందజేసి తనిఖీలు చేపడుతాం. రేషన్ బియ్యాన్ని అమ్మరాదని ప్రజలకు అవగాహన కల్పిస్తాం. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు ముమ్మరం చేస్తాం. అక్రమార్కులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటాం.

రేషన్ బియ్యం నిల్వలు ఇక్కడే..!

తాడిపత్రి పురపాలికంలోని యల్లనూరు రోడ్డు ఆఖరి వీధుల్లో యల్లనూరు మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు గత ఐదేళ్లుగా రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారు.

✦ తాడిపత్రి పురపాలికంలోని నందలపాడు, వరాలు తోటలోని రంగప్ప కాలనీ, గ్రామీ ప్రాంతంలో గన్నెవారిపల్లి కాలనీలో పలు ఇళ్లల్లో భారీగా రేషన్ బియ్యాన్ని నిల్వ చేసి రాత్రి సమయాల్లో వాహనాల ద్వారా తరలిస్తున్నారు.

✦ యాడికి మండల కేంద్రానికి పలు ప్రాంతాల నుంచి చేరుకుని కర్నూలు జిల్లాలోని ప్యాపిలికి తరలిస్తున్నారు. యాడికికి చెందిన కొందరు అక్రమార్కులు ఏళ్ల తరబడి ఈ వ్యాపారం సాగిస్తున్నారు. ఈ విషయంపై రెవెన్యూ, పోలీస్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది.

హెచ్చెల్సీలో పూడికతీత

ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి ప్రత్యేక చొరవ



పూడిక తొలగించిన తర్వాత ఇలా..

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: మండలానికి ప్రధాన వనరైన హెచ్చెల్సీ దుస్థితి మిడుతూరు వద్ద అధ్వానంగా మారింది. ఎమ్మెల్యే జే.సీ అస్మిత్‌రెడ్డి చొరవతో కాలువకు రూపురేఖలు మారాయి. ఏటా వస్తున్న సాగునీరుతో ఇక్కడి కాలువలో పూడికతోపాటు గడ్డి పెరిగి నీటి పారుదలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. గత ఐదేళ్లలో ఒక్కసారి కూడా పాలకులు, అధికారులు తొలగించిన దాఖలాలు లేవు. ఎమ్మెల్యేగా జే.సీ అస్మిత్‌రెడ్డి ఎన్నికైన తర్వాత పెద్దవడుగూరు మండలంపై ప్రత్యేక దృష్టి సారించారు. హెచ్చెల్సీలో గడ్డిని తొలగించాలని నిర్ణయం తీసుకుని ఐఏబీ సమావేశంలో చర్చించిన విషయం తెలిసిందే. సొంత నిధులను వెచ్చించి నాలుగురోజులుగా హెచ్చెల్సీలో ఉన్న పూడికతీత, గడ్డిని తొలగించి సాగునీరు సాఫీగా పారేలా చర్యలు తీసుకున్నారు. రైతులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

IN THE HON'BLE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR : : ANANTHAPURAMU
DRA. No. 89/2024
Between : Shriram Chits (India) Private Ltd., Anantapur - I Branch, Repd by its Manager cum G.P.A. Holder ... DISPUTANT
Vs
K.Gangadhara & 4 others ... OPPONENTS
2) B.Prabhakar, S/o Seenaiah, C.R.P.F. Police, Designation : CT GD, Force No. 145273594, Srinagar Airport, New Delhi. R/o D.No. 1/16-A, Muttala, Garladinne (M), Anantapur (D).
NOTICE TO OPPONENT No.2
డిస్ప్యూటెంట్, డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ. 34,700/- రాబట్టుకొనుటకుగాను మీ పై దాఖలు చేసిన దావాలో 2వ అపోనెంట్ అయిన మీరు హాజరు అగుటకు గాను 23.10.2024వ తేదీన వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o ది జిల్లా రిజిస్ట్రార్ (R&S), అనంతపురం వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు ఉన్న తెలుపుకోనంతట డిస్ప్యూట్ మీ పరోక్షమున తీర్మానించబడును.
By order of Dy. Registrar of Chits O/o The District Registrar (R & S) Anantapuramu.

గుంతల దారుల్లో ప్రయాణం నరకమే



మండలంలోని వాసాపురం మీదుగా తిమ్మంపల్లె వెళ్లే ప్రధాన రహదారి గుంతలను తలపిస్తూ అధ్వానంగా మారింది. దీంతో రాకపోకలకు ప్రమాదకరంగా ఉందని వాహన చోదకులు వాపోతున్నారు. అచ్యుతాపురం వద్ద ప్రారంభమయ్యే మలుపుల రహదారి పూర్తిగా దెబ్బతింది. ఓబులేసు కోన వద్ద రహదారి ఒకవైపు 8 అడుగుల లోతుతో 40 అడుగుల పొడవుతో గుంతలను తలపిస్తోంది. మలుపులు ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ రహదారిపై ప్రయాణం అంటేనే ప్రయాణికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి రహదారిని బాగు చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, యల్లనూరు**

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM to 1 PM)
గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 99897 94244

సమస్య: గుంతకల్లు పట్టణంలోని గుట్ట కాలనీలో ఎల్ఈడీ బల్బులు వెలగడం లేదు. **- ఓబులేశ్, స్థానికుడు**
సమాధానం: వెంటనే చర్యలు తీసుకుంటాం- హరికృష్ణ, ఏఈ, గుంతకల్లు
సమస్య: పోలీస్‌స్టేషన్ పక్కన ఉండే ప్లాట్లలో చెత్తను తీసుకెళ్లడం లేదు. **- రవివర్మ, స్థానికుడు**
సమాధానం: కార్మికులను పంపి చెత్తను శుభ్రం చేయిస్తాం. **- అశోక్, పంచాయతీ కార్యదర్శి**
సమస్య: శింగనమల మండలం బండమీదపల్లిలో తాగునీరు సరిగా రావడం లేదు. **- నారాయణమ్మ, స్థానికురాలు**
సమాధానం: సమస్య తీర్చేందుకు ట్యాంకర్లు ఏర్పాటు చేస్తాం. **- శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ**
– న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం , శింగనమల

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



బుక్కరాయసముద్రం: లబ్ధిదారులకు పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ తెలిపారు. మంగళవారం చెన్నంపల్లిలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు. గ్రామంలో రహదారులు, మురుగు కాలవలు ఏర్పాటు చేయాలని కోరడంతో త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అనంతరం వైకాపా నుంచి 50 మంది తెదేపాలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు శ్రీరామిరెడ్డి, ఎంపీపీ సునీత, ఎంపీడీవో తేజోత్స్న, తహసీల్దార్ పుణ్యవతి, సర్పంచి మల్లికార్జున, మల్లికార్జునరెడ్డి, రామయ్య పాల్గొన్నారు.

✦ శింగనమల మండల వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ 95 శాతం పూర్తి చేశారు. అధికారులతో కలిసి తెదేపా నాయకులు ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందజేశారు. ఎంపీడీవో నిర్మలకు మారి పాల్గొన్నారు.

✦ గుంతకల్లు పట్టణంలోని తిలక్‌నగర్‌లో జరిగిన పింఛన్ల పంపిణీలో జిల్లా తెదేపా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, నాయకులు నారాయణస్వామి, ఆనంద్‌లు పాల్గొన్నారు.

✦ యల్లనూరు మండలంలోని పలు కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి వృద్ధులకు పింఛన్లు అందజేశారు. బొప్పేపల్లె సమీపంలోని ఓబులేసుస్వామి కోన ముఖద్వారం వద్ద రైతు శివప్రసాద్ నాయుడుకు చెందిన వ్యవసాయ పొలంలో పారంపాండ్‌ను ప్రారంభించారు. ప్రతి ఇకృరూ ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. తిమ్మంపల్లెలో విలేజ్ పార్క్ ప్రారంభించారు.



యల్లనూరు: వృద్ధుడికి పింఛను పంపిణీ చేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

బొప్పేపల్లెలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉద్యాన పంటలపై ఆల్ ఇండియా రేడియోలో తాను చేస్తున్న 'అనంతమిత్ర' కార్యక్రమంపై ప్రజలకు వివరించారు. జేడీ ఉమామహేశ్వరి, కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్త మల్లేశ్వరి, అసిస్టెంట్ డైరెక్టర్ శైలజాకుమారి, మండల ప్రత్యేకాధికారి రఘునాథ్‌రెడ్డి, ఏడీఏ చెంగళరాయుడు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో వీరరాజు, వ్యవసాయాధికారి రామకృష్ణ, ఉద్యాన శాఖాధికారిణి ఉమాదేవి పాల్గొన్నారు.

రోడ్డుపై మురుగుతో ఇక్కట్లు



పాత గుంతకల్లులో వాల్మీకి కూడలి సమీపంలోని దోనిముక్కల రోడ్డులో నీటి నిల్వతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కుళాయిలకు నీరు వచ్చినప్పుడు కొందరు పట్టుకొని బంద్ చేయకపోవడంతో రోడ్డుపైకి చేరుతున్నాయి. మురుగు వ్యవస్థ లేకపోవడంతో నీరు రోడ్డుపైనే నిలుస్తున్నాయి. ఈ దారిలో ప్రయాణించాలంటే వాహన చోదకులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ విషయమై ఏఈ హరికృష్ణను వివరణ కోరగా.. మురుగు కాలువల నిర్మాణానికి టెండర్ పెట్టామన్నారు.
- న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

'దాడులు చేసినప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా'



సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు

తాడిపత్రి, న్యూస్‌టుడే: అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు తెదేపా నాయకులు, ప్రజలపై దౌర్జన్యం చేసిన పెద్దారెడ్డికి ఇప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకు వచ్చిందా అని తెదేపా కౌన్సిలర్లు పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. అధికారంలో ఉన్నప్పుడు మహిళలని చూడకుండా హత్యాయత్నం, దాడి చేశారంటూ అనేక మందిపై కేసులు పెట్టించారన్నారు. జేసీ ప్రభాకర్‌రెడ్డి ఇంటిలోకి మరణాయుధాలతో వెళ్లి దాడి చేశారని, మురుగు సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కౌన్సిలర్లు అక్కడికి వెళ్లి సమస్యను పరిష్కరిస్తుంటే పెద్దారెడ్డి తనయుడు హర్షవర్ధన్‌రెడ్డి కౌన్సిలర్లపై దాడి చేశారని గుర్తు చేశారు. డీఎస్పీ చైతన్యను అడ్డుపెట్టుకుని వందలాది మంది తెదేపా శ్రేణులపై అక్రమంగా కేసులు పెట్టించి జైలుకు పంపినప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. జిల్లా ఎస్పీని కలిసి పెద్దారెడ్డి అరాచకాలపై ఫిర్యాదు చేస్తామన్నారు. కౌన్సిలర్లు రేష్మాపర్వీన్, రమాదేవి, అరుణ, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదాతలవుదాం

యాడికి, పామిడి, గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని మే ఐ హెల్ప్‌యూ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం యాడికిలో ఏర్పాటు చేసిన రక్తదానానికి మంచి స్పందన లభించింది. మొత్తం 88 మంది రక్తదానం చేసినట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు.

★ పామిడి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన శిబిరానికి సీఐ యుగంధర్, జన విజ్ఞానవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్ హాజరయ్యారు.



యాడికి: రక్తదానం చేస్తున్న దాతలు

★ గుంతకల్లు ప్రాంతీయ ఆసుపత్రిలో రెడ్ డ్రాప్ బ్లడ్ ఆర్గనైజర్స్ సభ్యుల ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం జరిగింది. ఆర్గనైజర్స్ సభ్యులు రక్తదానం చేశారు.

నలుగురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

గార్లదిన్నె, న్యూస్‌టుడే: మండలంలోని యర్రగుంట్ల గ్రామానికి చెందిన నలుగురిపై మంగళవారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గౌస్‌బాషా తెలిపారు. గ్రామానికి చెందిన రామాంజినమ్మ, ఖాశింపీరాల మధ్య పొలం తగాదా విషయంలో సెప్టెంబరు 11న ఘర్షణ పడ్డారు. రామాంజినమ్మ కుటుంబ సభ్యులపై కులం పేరుతో దూషించినందుకు మంగళవారం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఖాశింపీరా, మహబుబ్‌బీ, ఖాదర్‌బాషా, రెహనాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కంది పంట నరికివేత

గుంతకల్లు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని దోసలుడికి గ్రామంలో రామాంజనేయులుకు చెందిన కంది పంటను నరికివేశారు. తనకున్న 1.75 ఎకరాల పొలంలో కంది పంట సాగు చేశాడు. మరో 15 రోజుల్లో పంట కోతకు రానుంది. మంగళవారం ఉదయం పొలానికి మందు కొట్టడానికి వెళ్లగా సోదరుడు గోపాల్, తన భార్య ఇందిరా, కుమారుడు భరత్ కంది పంటను కొడవలితో నరికి వేస్తుండగా చూసి, కసాపురం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు వాపోయాడు.

భక్తాంజనేయ విగ్రహం చోరీపై విచారణ

పామిడి, న్యూస్‌టుడే: పట్టణంలోని పెన్నానదిలోని ఆలయంలో భక్తాంజనేయస్వామి రాతి విగ్రహం చోరీ ఘటనపై అనంతపురం క్లూస్ టీం, వేలిముద్ర నిపుణులు మంగళవారం తనిఖీ చేశారు. సీతారామాంజనేయ స్వామి ఆలయ పరిసర ప్రాంతాలు, స్వామివారి విగ్రహం తొలగించిన చోట వివరాలు సేకరించినట్లు పోలీసులు తెలిపారు.

దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లు పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఈనెల 3 నుంచి 13వ తేదీ వరకు దసరా నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆర్యవైశ్య సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గోపా జగదీశ్, గౌరవ అధ్యక్షులు చెల్లూరు నరసింహులు, పరుచూరి సత్యరంగయ్య, వేల్పూరి ప్రభాకర్, కందూరి కృపాకర్ మంగళవారం విలేకరులతో మాట్లాడారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో సాయంత్రం 6 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తామన్నారు. 12న అమ్మవారి గ్రామోత్సవం, 13న తెప్పోత్సవం ఉంటుందన్నారు. అనంతరం దసరా నవరాత్రుల ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రాలు విడుదల చేశారు.

గోశాలకు స్థలం పరిశీలన

గుంతకల్లు గ్రామీణం: కసాపురం ఆలయ ప్రాంగణంలో గోశాల ఏర్పాటుకు ఈవో కె.వాణి స్థలాన్ని పరిశీలించారు. కసాపురం ఆలయ పరిధిలోని భూములను పరిశీలించారు. ఆలయ అభివృద్ధికి గ్రామ ప్రజలు సహకారం అందించాలన్నారు.

నలుగురిపై కేసు నమోదు

యాడికి: అదనపు కట్నం కోసం వేధిస్తున్న నలుగురిపై మంగళవారం పోలీసులు కేసు నమోదు చేశారు. యాడికి మండలం భోగాల కట్ట గ్రామానికి చెందిన చంద్రికను పెద్దపప్పూరు మండలం గార్లదిన్నెగ్రామానికి చెందిన చంద్రశేఖర్‌రెడ్డితో వివాహం జరిపించారు. కొద్దిరోజుల అనంతరం అదనపు కట్నం తెవాలంటూ చంద్రికను వేధింపులకు గురిచేశారు. కట్నం తీసుకుని రావాల్సిందే అంటూ వేధింపులు పెరగడంతో చంద్రిక ఫిర్యాదు చేసింది. భర్త, మరో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

IN THE HON'BLE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR : : ANANTHAPURAMU
DRA. No. 82/2024
Between : Shriram Chits (India) Private Ltd., Anantapur - I Branch, Repd by its Manager cum G.P.A. Holder ... DISPUTANT
Vs
P.Murali & 3 others ... OPPONENTS
1) P.Murali, S/o P.Nagabhushanam, Junior Auditor, ID.No: 15068761, O/o State Audit (MP), Anantapur. R/o D.No. 5/179, Bodrayi Veedhi, Pamidi, Anantapur (D).
NOTICE TO OPPONENT No.1
డిస్ప్యూటెంట్, డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ. 2,05,805/- రాబట్టుకొనుటకుగాను మీపై దాఖలు చేసిన దావాలో 1వ అపోనెంట్ అయిన మీరు హాజరు అగుటకు గాను 09.10.2024వ తేదీన వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o ది జిల్లా రిజిస్ట్రార్ (R&S), అనంతపురం వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు ఉన్న తెలుపుకోనంతట డిస్ప్యూట్ మీ పరోక్షమున తీర్మానించబడును.
By order of Dy. Registrar of Chits O/o The District Registrar (R & S) Anantapuramu.

IN THE HON'BLE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR : : ANANTHAPURAMU
DRA. No. 85/2024
Between : Shriram Chits (India) Private Ltd., Anantapur - I Branch, Repd by its Manager cum G.P.A. Holder ... DISPUTANT
Vs
D.Yerriswamy & 2 others ... OPPONENTS
3) P.S.J.V. Manideep, S/o P.Venkateswarlu, Junior Clerk, EMP. No. 24504465881, Gen. ADMN. Department, S.C.Railways, Secunderabad, Telangana State. R/o. D.No. 15/276, Roshanna Street, Guntakal, Anantapu (D).
NOTICE TO OPPONENT No.3
డిస్ప్యూటెంట్, డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ. 45,635/- రాబట్టుకొనుటకుగాను మీ పై దాఖలు చేసిన దావాలో 3వ అపోనెంట్ అయిన మీరు హాజరు అగుటకు గాను 09.10.2024వ తేదీన వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o ది జిల్లా రిజిస్ట్రార్ (R&S), అనంతపురం వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు ఉన్న తెలుపుకోనంతట డిస్ప్యూట్ మీ పరోక్షమున తీర్మానించబడును.
By order of Dy. Registrar of Chits O/o The District Registrar (R & S) Anantapuramu.

IN THE HON'BLE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR : : ANANTHAPURAMU
DRA. No. 84/2024
Between : Shriram Chits (India) Private Ltd., Anantapur - I Branch, Repd by its Manager cum G.P.A. Holder ... DISPUTANT
Vs
G.Krushida & another ... OPPONENTS
2) S.Narayanappa, S/o S.Thimmappa, Head Constable, HC No. 638, Tadipatri Police Station, Tadipatri, Anantapur (D). R/o D.No. N-Block 7-7, AR. Police Line, Anantapur.
NOTICE TO OPPONENT No.2
డిస్ప్యూటెంట్, డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ. 39,960/- రాబట్టుకొనుటకుగాను మీ పై దాఖలు చేసిన దావాలో 2వ అపోనెంట్ అయిన మీరు హాజరు అగుటకు గాను 23.10.2024వ తేదీన వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o ది జిల్లా రిజిస్ట్రార్ (R&S), అనంతపురం వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు ఉన్న తెలుపుకోనంతట డిస్ప్యూట్ మీ పరోక్షమున తీర్మానించబడును.
By order of Dy. Registrar of Chits O/o The District Registrar (R & S) Anantapuramu.

IN THE HON'BLE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR : : ANANTHAPURAMU
DRA. No. 36/2024
Between : Shriram Chits (India) Private Ltd., Anantapur - I Branch, Repd by its Manager cum G.P.A. Holder ... DISPUTANT
Vs
K.M.Ramakanth Rao & 4 others ... OPPONENTS
3) P.Nagarjuna, S/o P.Anjineyulu, Police Constable, Rank : PC - 2894, Pamidi Police Station, Pamidi, Anantapur (D). R/o D.No. 4/116, Kallur Post, Eguvapalli, Garladinne (M), Anantapur (D).
NOTICE TO OPPONENT No.3
డిస్ప్యూటెంట్, డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ. 9,15,630/- రాబట్టుకొనుటకుగాను మీ పై దాఖలు చేసిన దావాలో 3 వ అపోనెంట్ అయిన మీరు హాజరు అగుటకు గాను 09.10.2024వ తేదీన వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o ది జిల్లా రిజిస్ట్రార్ (R&S), అనంతపురం వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు ఉన్న తెలుపుకోనంతట డిస్ప్యూట్ మీ పరోక్షమున తీర్మానించబడును.
By order of Dy. Registrar of Chits O/o The District Registrar (R & S) Anantapuramu.



నత్తనడకన టిడ్కో ఇళ్ల నిర్మాణం



అసంపూర్తిగా ఉన్న గృహాలు

గుంతకల్లు, గుత్తి, న్యూస్‌టుడే: గత తెదేపా ప్రభుత్వం టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టింది. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం అస్తవ్యస్తంగా మార్చింది. గుంతకల్లు, గుత్తి పట్టణాల్లో ఇళ్ల నిర్మాణం నత్తనడకన సాగుతోంది. ఇప్పటి వరకు ఒక్క టిడ్కో ఇంటిని కూడా లబ్ధిదారులకు స్వాధీనం చేయలేదు. కొందరు ఇళ్ల కోసం ప్రభుత్వానికి డబ్బును డిపాజిట్ చేశారు. ఇళ్లకు రుణాలను పొందకపోయినా రికార్డుల్లో పొందినట్లు నమోదు కావడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు.

✦ గుంతకల్లులో టిడ్కో ఇళ్ల నిర్మాణానికి సంబంధించి తెదేపా ప్రభుత్వ హయాంలో దోనిముక్కల కాలనీలో 2018 సెప్టెంబరు 7న అప్పటి ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, మున్సిపల్ అధ్యక్షురాలు అపర్ణలు భూమిపూజ చేశారు. రూ.331 కోట్లతో 4,719 టిడ్కో ఇళ్లను నిర్మించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసి పనులను ప్రారంభించింది.

ప్రభుత్వ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నాం

- మద్దయ్య, సిటీలెవల్ టెక్నికల్ సెల్


వైకాపా ప్రభుత్వం టిడ్కోకు సంబంధించి రెండు రకాల ఇళ్లను రద్దుచేసింది. డిపాజిట్‌లను వెనక్కి ఇవ్వడం జరుగుతోంది. కొందరికి జగనన్న ఇళ్ల పథకం కింద కేటాయించింది. ప్రస్తుతం ప్రభుత్వం మారింది కాబట్టి రద్దయిన, రెండు రకాల ఇళ్ల పనుల విషయంలో నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది.

✦ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మూడు రకాలైన ఇళ్లను నిర్మించాల్సి ఉండగా, ఒక రకం ఇళ్ల పనులను మాత్రమే కొనసాగించింది.

✦ రూ.3.15 లక్షలు, రూ.3.65 లక్షలతో నిర్మించాల్సిన 336 ఇళ్లను వైకాపా ప్రభుత్వం రద్దుచేసింది. రూ.500 డిపాజిట్ చేసిన లబ్ధిదారులకు మొత్తం 4,383 ఇళ్లను నిర్మించాల్సి ఉంది. ఇందులో కూడా వైకాపా ప్రభుత్వం 2,223 ఇళ్లను రద్దుచేసింది.

✦ గుత్తి పట్టణానికి గత తెదేపా ప్రభుత్వం 360 టిడ్కో ఇళ్లను కేటాయించింది. ఇందులో వైకాపా ప్రభుత్వం ఇప్పటి వరకు 80 ఇళ్లను మాత్రమే కొంతవరకు పనులను పూర్తి చేసింది. తాగునీటి అవసరాల కోసం రూ.2 కోట్లను ప్రభుత్వం కేటాయించినా పనులు ప్రారంభించలేదు.

✦ అధిక మొత్తంతో నిర్మించే ఇళ్ల నిర్మాణాలు పునాదులకు పరిమితమయ్యాయి. ఈ పునాదులను గత తెదేపా ప్రభుత్వమే నిర్మించింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇళ్లను నిర్మించి ఇవ్వాలని రద్దయిన పేదలు కోరుతున్నారు.



IN THE HON'BLE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR : : ANANTHAPURAMU
DRA. No. 87/2024
Between : Shriram Chits (India) Private Ltd., Anantapur - I Branch, Repd by its Manager cum G.P.A. Holder ... DISPUTANT
Vs
T.Kishore & 2 others ... OPPONENTS
3) M.Lakshmi Narayana Reddy, S/o M.Sreerami Reddy, Business, R/o D.No. 1/8, Ramalayam Street, P.Jalalapuram, Joolakalva, Anantapur.
NOTICE TO OPPONENT No.3
డిస్ప్యూటెంట్, డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ. 49,305/- రాబట్టుకొనుటకుగాను మీ పై దాఖలు చేసిన దావాలో 3 వ అపోనెంట్ అయిన మీరు హాజరు అగుటకు గాను 23.10.2024వ తేదీన వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o ది జిల్లా రిజిస్ట్రార్ (R&S), అనంతపురం వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు ఉన్న తెలుపుకోనంతట డిస్ప్యూట్ మీ పరోక్షమున తీర్మానించబడును.
By order of Dy. Registrar of Chits O/o The District Registrar (R & S) Anantapuramu.

అనంతపురం

•అనంతపురం •రాప్తాడు



వృద్ధులతో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శివప్రసాద్ యాదవ్

వృద్ధులకు న్యాయ సహాయం

రాణినగర్: వృద్ధులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జి.శివప్రసాద్ యాదవ్ అన్నారు. మంగళవారం కమలానగర్‌లో ఉన్న వృద్ధాశ్రమాన్ని ఆయన పరిశీలించారు. వృద్ధులకు అందుతున్న సౌకర్యాలను ఆరా తీశారు. ఏవైనా సమస్యలు ఉంటే సంప్రదించాలని తెలియజేశారు. షెల్టర్ హోంలో కల్పిస్తున్న సౌకర్యాలను గురించి అడిగారు. ఈ సందర్భంగా వారి వివరాలను, క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు.

8 వృద్ధాశ్రమాలకు సరకుల వితరణ

అనంత సాంస్కృతికం: వృద్ధాశ్రమాలు లేని సమాజం ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురంలోని కొత్తూరు వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిశాలలో ప్రపంచ వృద్ధుల దినోత్సవం నిర్వహించారు. నగరం, పరిసర ప్రాంతాల్లోని 8 వృద్ధాశ్రమాలకు సరకులు అందజేశారు. ప్రతి కుటుంబంలోనూ పెద్దలను గౌరవించాలన్నారు. వృద్ధులు జాతి సంపదగా భావించాలన్నారు.



వృద్ధులకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న ఎంపీ లక్ష్మీనారాయణ, ప్రతినిధులు

మైనారిటీల సమస్యలకు పరిష్కారం చూపాలి



మంత్రి నారా లోకేశ్‌తో ఉమర్ ముక్తార్

అనంతపురం(కళ్యాణదుర్గంరోడ్డు), న్యూస్‌టుడే: ముస్లిం, మైనారిటీ, దూదేకుల సంక్షేమంతో సమస్యలను పరిష్కరించాలని తెదేపా నాయకుడు దివంగత చమన్ తనయుడు డాక్టర్ ఉమర్‌ముక్తార్ కోరారు. మంగళవారం మంగళగిరిలో విద్యాశాఖ మంత్రి లోకేశ్‌ను కలిశారు. దూదేకుల కులగణన చేపట్టి, వారి హక్కులు వారికి కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముస్లిం, మైనారిటీలకు 2014-19 మధ్య తెదేపా హయాంలో అనేక సంక్షేమ పథకాలు అందించారని అవన్నీ పునరుద్ధరించాలని కోరారు.

బీకే పార్థసారథితో కర్ణాటక ముఖ్య నాయకులు

కర్ణాటక రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి అశోక్, చిక్కబళ్లాపూర్ పార్లమెంటు సభ్యుడు సుధాకర్ మంగళవారం అనంతపురానికి వచ్చారు. రాంనగర్‌లోని నివాసంలో హిందూపురం పార్లమెంటు సభ్యుడు బీకే పార్థసారథిని ఐదువురు నాయకులు కలిశారు.

ఉపాధ్యాయుడి సస్పెన్షన్

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: చిట్టీల పేరుతో కుచ్చుటోపీ పెట్టిన ఉపాధ్యాయుని సస్పెండ్ చేస్తూ డీఈవో వరలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. రాజేంద్రనగరపాలకొన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు దివాకర్‌నాయుడు రూ.10 కోట్లు ఆర్థిక నేరానికి పాల్పడ్డారు. ఆయనపై సదరు ఉపాధ్యాయులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల ఆయన న్యాయస్థానంలో లొంగిపోయారు. ఆయనను రిమాండ్‌కు పంపారు. దీంతో దివాకర్‌నాయుడును సస్పెండ్ చేశారు.

ఫిడే చెస్ రేటింగ్‌లో జిల్లా క్రీడాకారులకు చోటు

అనంతపురం క్రీడలు: ప్రపంచ చదరంగ సమాఖ్య, అఖిల భారత చదరంగ సమాఖ్య సంయుక్తంగా విడుదల చేసిన ఫిడే చెస్ రేటింగ్‌లో జిల్లాకు చెందిన ముగ్గురికి చోటు దక్కింది. అనంతపురం నగరంలోని ఏపీ చెస్ అకాడమీ శిక్షకుడు జి.మెహరాజ్ ఫిడే క్లాసికల్ విభాగంలో 1634 రేటింగ్స్ సాధించారు. పి.వెంకటేశ్వర్ క్లాసికల్ విభాగంలో 1490 రేటింగ్ సాధించారు. ఆ బాలుడి చెల్లెలు హారిక చౌదరి కూడా క్లాసికల్ విభాగంలో 1492 రేటింగ్ సాధించింది.

విద్యార్థులకు ప్రశ్నించేతత్వం అవసరం

ఎస్కేయూ, న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవరచుకోవాలని జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షుడు డాక్టర్ ప్రసూన పేర్కొన్నారు. జేవీవీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కేఎస్ఆర్ బాలికల ఉన్నత పాఠశాలలో మండలస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె ప్రసంగిస్తూ మూఢనమ్మకాలకు అవకాశంలేని శాస్త్రీయ సమాజం నిర్మాణానికి విద్యార్థులు కృషి చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయిని నారాయణ చేతుల మీదుగా ప్రశ్నపత్రాలను విడుదల చేయించారు.

రైతులను ఆదుకోండి: శైలజానాథ్

అనంతపురం (ఉమానగర్): రాయలసీమ రైతాంగాన్ని ఆదుకోవాలని పీసీసీ మాజీ అధ్యక్షుడు శైలజానాథ్ డిమాండ్ చేశారు. సీమ జిల్లాలో పంటసాగు చేసినా, సాగు చేయకపోయినా ప్రతిరైతుకి ఎకరాకు రూ.25 వేలు చొప్పున సాయం అందించాలన్నారు. రాయలసీమ ప్రాంతంలో వేరుసెనగ పంట నష్టం వాటిల్లిందన్నారు. ఎకరాకు కనీసం 2 మూటలు కూడా పండని పరిస్థితి నెలకొందన్నారు. రైతులకు 100 శాతం రాయితీతో వ్యవసాయ పనిముట్లు ఇవ్వాలన్నారు.

సిబ్బంది కొరత.. చిక్కుల్లో శాంతిభద్రత



అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలో అసాంఘిక కార్యక్రమాలు పెరిగిపోతున్నాయి. గుట్కా, కల్తీ మద్యం, పోకిరీల చేష్టలు మితిమీరిపోతున్నాయి. నేర పరిశోధన, నిందితుల కోసం గాలింపు, ట్రాఫిక్ పర్యవేక్షణ వంటివి పకడ్బందీగా చేపట్టడం లేదు. లోతుగా లోటుపాట్లు తరచి చూస్తే నగరంలో పోలీసు సిబ్బంది కొరత ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. రాత్రి పూట గస్తీ చేసేందుకు కొరత వేధిస్తోంది.

ఖాళీలకు సిబ్బందికి భారీ వ్యత్యాసం

ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్: మొత్తం 64 మంది సిబ్బంది ఉండాలి. 49 మంది మాత్రమే ఉన్నారు. నలుగురు ఎస్సైలు ఉండగా ముగ్గురే ఉన్నారు. ఒకరిని నియమించాల్సి ఉంది. ఒక హెడ్‌కానిస్టేబుల్, 13 మంది కానిస్టేబుళ్ల కొరత ఉంది.

రెండో పట్టణ పోలీస్‌స్టేషన్: 54 మంది కేటాయింపులు ఉండగా, 29 మంది ఉన్నారు.

మూడో పట్టణ పోలీస్‌స్టేషన్: 52 మంది ఉండాల్సినా, 29 మంది ఉన్నారు.

నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్: 63 మంది ఉండాల్సి ఉండగా సిబ్బంది అందుబాటులో ఉన్నారు. రూరల్ పీఎస్‌లో 55 మందికి 44 మంది మాత్రమే ఉన్నారు. వన్‌టౌన్, త్రీటౌన్, రూరల్ స్టేషన్లలో ఒక్కో ఎస్సై చొప్పున కొరత ఉంది.

దర్యాప్తు ఆలస్యం

నగరంలో కాలనీలు పెరగడంతో విస్తీర్ణ పరంగా పరిధి రెండింతలయింది. నేరాల సంఖ్య విపరీతంగా పెరిగింది. ప్రతి పోలీస్‌స్టేషనులో కానిస్టేబుళ్లు ప్రధాన పాత్ర పోషిస్తారు. ప్రతి పోలీస్‌స్టేషనులో కానిస్టేబుళ్లు 43మంది చొప్పున ఉన్నారు. వీరిని బందోబస్తు, నేరపరిశోధన, గస్తీలకు వినియోగిస్తున్నారు. భూమి సమస్యలు, భార్యాభర్తల వివాదాలు, గొడవలు వంటివి ఎక్కువగా నమోదవుతున్నాయి. కేసులు పెట్టినపుడు వాటిపై విచారణ చేపట్టడానికి తగినంత మంది ఉండటం లేదు. కేసుల విచారణ, దర్యాప్తు ఆలస్యమవుతోంది. కేసుల విచారణకు ఎస్సైలు కీలకం. ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు ఉన్నప్పటికీ వయోభారం, అనారోగ్యం కారణంగా కొందరిని ఈ పనులకు దూరంగా ఉంచుతున్నారు. వారు స్టేషన్లలో రిసెప్షన్లలో విధులు నిర్వహిస్తున్నారు.

అదనపు భారం

నగరంలో రక్షక భటులను నిత్యం ప్రముఖుల బందోబస్తు, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోని సభలు, ఉత్సవాలకు ప్రతి పోలీస్‌స్టేషన్ నుంచి పంపుతున్నారు. నగరంలో వీఐపీల భద్రత, కలెక్టరేట్ వద్ద బందోబస్తు, ట్రాఫిక్‌కు ఎక్కువగా సిబ్బందిని వినియోగిస్తున్నారు. సిబ్బందికి అదనపు భారం అవుతోంది. ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ లేకపోవడంతో ప్రధాన కూడళ్లలో ముగ్గురు నుంచి నలుగురిని ఉదయం, సాయంత్ర వేళల్లో ఉంచాల్సి వస్తోంది.

కోతలు తగ్గాయి.. టమాటా ధర పెరుగుదల

అనంతపురం (వ్యవసాయం): గత రెండు నెలల క్రితమే టమాటా పంట భారీగా వచ్చింది. ధరలు పడిపోయాయి. టమాటా గిట్టుబాటు కాక రైతులు పారబోశారు. మళ్లీ ఇప్పుడు పంట అయిపోయింది. కోతలు తగ్గాయి. మార్కెట్‌కు సరకు తగ్గిపోయింది. 2-3 వేలు పైచిలుకు టన్నులు టమాటా మార్కెట్‌కు వచ్చేది. తాజాగా 1000 టన్నులు కూడా రావడంలేదు. పంట తగ్గిపోవడమే ధర పెరిగేందుకు ప్రధాన కారణమని, మార్కెట్‌లో కిలో టమాటా రూ.100-150 పెరిగిన ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి.

రక్తదానంతో ప్రాణాలు నిలుస్తాయ్

అనంత నగరపాలక: రక్తదానం చేస్తే ప్రాణం నిలబెట్టినట్లేనని మేయర్ వసీం, కమిషనరు నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా ఎక్కువసార్లు రక్తదానం చేసిన వారికి నగరపాలకలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

IN THE HON'BLE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR : : ANANTHAPURAMU

DRA. No. 87/2024

Between : Shriram Chits (India) Private Ltd., Anantapur - I Branch, Repd by its Manager cum G.P.A. Holder ... DISPUTANT

Vs

T.Kishore & 2 others ... OPPONENTS

1) T.Kishore, S/o T.H. Prabhakar, Business, R/o D.No. 4/36, 1st Road, Anantapur.

NOTICE TO OPPONENT No.1

డిస్ప్యూటెంట్, డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ. **49,305/-** రాబట్టుకొనుటకుగానూ మీ పై దాఖలు చేసిన దావాలో 1 వ అపోనెంట్ అయిన మీరు హాజరు అగుటకు గాను **23.10.2024**వ తేదీన వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o ది జిల్లా రిజిస్ట్రార్ (R&S), అనంతపురం వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు ఉన్న తెలుపుకోనంతట డిస్ప్యూట్ మీ పరోక్షమున తీర్మానించబడును.

By order of Dy. Registrar of Chits O/o The District Registrar (R & S) Anantapuramu.

IN THE HON'BLE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR :: ANANTHAPURAMU

DRA. No. 25/2024

Between : Shriram Chits (India) Pvt. Ltd., Anantapur-II Branch, Repd by its Manager cum G.P.A. Holder. - DISPUTANT

Vs

Shaik Aslam Basha & 5 others - OPPONENTS

5) B.Venkatesulu, S/o B.Pullanna, Office Subordinate, EMP. ID.No. 1047317, Rajendra Municipal Corporation High School, Anantapur, R/o D.No. 27/636, Ambedkar Nagar, Anantapur.

NOTICE TO OPPONENT No. 5

డిస్ప్యూటెంట్, డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ. 6,56,345/-లు రాబట్టుకొనుటకు గాను మీపై దాఖలు చేసిన దావాలో 5 అపోనెంట్ అయిన మీరు హాజరు అగుటకు గాను 16.10.2024వ తేదీన వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o ది జిల్లా రిజిస్ట్రార్ (ఆర్ & ఎస్), అనంతపురం వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు ఉన్న తెలుపుకోనంతట డిస్ప్యూట్ మీ పరోక్షమున తీర్మానించబడును.

By Order of Deputy Registrar of Chits, O/o. The District Registrar (R&S), Anantapuramu.

సొంత ఊరికి వెళ్తాం.. అవకాశం కల్పించండి

- జేసీకి కందుకూరు బాధితులు వినతి



కలెక్టరేట్ ముందు బాధితులు నిరసన

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: 'మాకు మగ దిక్కులేదు. సొంతూరికి అనుమతి ఇస్తే ఏదొక కూలి పని చేసుకుంటూ జీవిస్తాం. దీనికి తగిన చర్య తీసుకోవాలి' అంటూ బాధితులు జేసీ శివనారాయణ శర్మను కోరారు. మంగళవారం అనంత గ్రామీణ మండలం కందుకూరు గ్రామానికి చెందిన బాధితులు కలెక్టర్ కార్యాలయానికి వచ్చారు. బాధిత మహిళలు నాగమణి, శారద, హరి, తదితరులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. 2018 మార్చి 30న వైకాపా నేత శివారెడ్డి హత్యకు గురయ్యాడు. ఈ ఘటనకు ఏడుగురు కారణమంటూ అప్పట్లో గుర్తిస్తూ.. గ్రామ బహిష్కరణ చేశారు. తమ ఏడు కుటుంబాలు అప్పటి నుంచి అనంత నగరంలోనే నివాసం ఉన్నామని, గత నెల 23న ఆ ఏడుగురికి జీవితకాలం జైలు శిక్ష విధించారు. ఇపుడు వీరందరూ జైలుకు వెళ్లారు. తమ కుటుంబాల మహిళలు, పిల్లలు జీవనం కష్టమైంది. సొంతూరు కందుకూరులో పక్కా ఇళ్లు ఉన్నాయి. కూలీ పని చేసుకుంటూ జీవిస్తాం. ఆ ఊరిలో ప్రవేశించడానికి తగిన చర్య తీసుకోవాలని జేసీని కోరారు. దీనిపై తగిన నిర్ణయం తీసుకుంటామని జేసీ హామీ ఇచ్చారు.

రాయితీ విత్తనాలివ్వండి

అనంతపురం (రాణినగర్), న్యూస్‌టుడే: అనంతపురం జిల్లాలోని రైతాంగాన్ని ఆదుకోవాలని మాజీ ఎంపీ, వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి కోరారు. మంగళవారం వైకాపా జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్‌లో 4.50 లక్షల ఎకరాల్లో వేరుసెనగ పంట నష్టం వాటిల్లిందన్నారు. పలువురు రైతులు పంటను తొలగిస్తున్నారని 50 శాతం సబ్సిడీతో రబీ విత్తనం అందివ్వాలని కోరారు. వేరుసెనగ రైతుకు ఎకరాకు రూ.30 వేలు పరిహారం అందివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 12 వేల వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. తుంగభద్ర జలాశయంలో తగినన్ని నీరున్నా అనంతపురానికి తెచ్చుకోలేక పోతున్నామన్నారు.

IN THE HON'BLE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR : : ANANTHAPURAMU

DRA. No. 89/2024

Between : Shriram Chits (India) Private Ltd., Anantapur - I Branch, Repd by its Manager cum G.P.A. Holder ... DISPUTANT

Vs

K.Gangadhara & 4 others ... OPPONENTS

5) K.Eswarappa, S/o. K.Mallesappa, Business, R/o D.No. 2/179-27, Srinivasa Nagar, Anantapur.

NOTICE TO OPPONENT No.5

డిస్ప్యూటెంట్, డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ. **34,700/-** రాబట్టుకొనుటకుగానూ మీ పై దాఖలు చేసిన దావాలో 5వ అపోనెంట్ అయిన మీరు హాజరు అగుటకు గాను **23.10.2024**వ తేదీన వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o ది జిల్లా రిజిస్ట్రార్ (R&S), అనంతపురం వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు ఉన్న తెలుపుకోనంతట డిస్ప్యూట్ మీ పరోక్షమున తీర్మానించబడును.

By order of Dy. Registrar of Chits O/o The District Registrar (R & S) Anantapuramu.



దీక్షలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేసే విధానానికి స్వస్తి పలకాలని పలు విద్యార్థి, యువజన సంఘాలు డిమాండ్ చేశాయి. మంగళవారం కలెక్టర్ కార్యాలయం ముందు ఒక్కరోజు నిరసన దీక్ష చేపట్టారు. విశాఖ ఉక్కు పోరాట సమన్వయ సమితి కన్వీనర్ రాజారెడ్డి ఈ దీక్షను ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్‌బాబు మాట్లాడుతూ విశాఖ ఉక్కును పరిరక్షించాలని, ప్రైవేటీకరణను ఆపాలంటూ మూడున్నరేళ్లుగా ఆందోళన చేస్తున్నాయని గుర్తు చేశారు. దీక్షలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హనుమంతరాయుడు, కుళ్లాయిస్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేశ్, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్ర, ఏఐఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు వేమన, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆనంద్, సంతోష్, యువజన కాంగ్రెస్ నాయకుడు హరిణి, గిరి, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కేశవ, విష్ణు పాల్గొని మాట్లాడారు.

IN THE HON'BLE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR : : ANANTHAPURAMU

DRA. No. 82/2024

Between : Shriram Chits (India) Private Ltd., Anantapur - I Branch, Repd by its Manager cum G.P.A. Holder ... DISPUTANT

Vs

P.Murali & 3 others ... OPPONENTS

3) J.Vinod Kumar, S/o J.Vijay, Junior Auditor, ID No. 14275552, O/o State Audit (MP), Anantapur. R/o D.No. 6/149-1, Azad Nagar, Anantapur.

4) P.Ramanjaneyulu, S/o P.Nagaraju, AR Police Constable, EMP ID : 14248135, O/o Director General & IG Police Department, Anantapur. R/o D.No. 12/1/142, Sai Nagar, 7th Cross, Anantapur.

NOTICE TO OPPONENT No. 3, 4

డిస్ప్యూటెంట్, డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ. **2,05,805/-** రాబట్టుకొనుటకుగానూ మీపై దాఖలు చేసిన దావాలో 3, 4వ అపోనెంట్స్ అయిన మీరు హాజరు అగుటకు గాను **09.10.2024**వ తేదీన వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o ది జిల్లా రిజిస్ట్రార్ (R&S), అనంతపురం వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు ఉన్న తెలుపుకోనంతట డిస్ప్యూట్ మీ పరోక్షమున తీర్మానించబడును.

By order of Dy. Registrar of Chits O/o The District Registrar (R & S) Anantapuramu.

ఉద్దేశం విస్మరించి



మహనీయుల విగ్రహాలను కూడళ్లలో ప్రతిష్ఠించి వారి పదేపదే స్మరించుకునే సంస్కృతి మనది. నీలం సంజీవరెడ్డిది గార్లదిన్నె మండలం ఇల్లూరు స్వగ్రామం. ముఖ్యమంత్రిగా, భారత రాష్ట్రపతిగా పని చేసి జిల్లాకు, రాష్ట్రానికి ఖ్యాతి తెచ్చిన మహనీయుడు. నగరంలోని నీలం సంజీవరెడ్డి కూడలిలో విగ్రహం ఏర్పాటు చేశారు. విగ్రహం కనిపించకుండా కొందరు ఫ్లెక్సీలు, పోస్టర్లు అంటిస్తున్నారు. - న్యూస్‌టుడే, అనంత నగరపాలక

కూలితేనే పట్టించుకుంటారా?

ఆత్మకూరులో స్థానిక తహసీల్దార్ కార్యాలయ ప్రహరీ కూలేందుకు సిద్ధంగా ఉంది.. ఆర్చ్ బలంగా గాలి వీచినా కిందకు పడిపోతుంది. కొద్ది సంవత్సరాలుగా ప్రహరీ ఇలా ప్రమాదకరంగా ఉంది. నిత్యం ఎంతోమంది ప్రజలు తమ పనులపై తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి వెళుతూ ఉంటారు. రద్దీ సమయంలో ఎవరి మీదైనా పడిందంటే ప్రమాద తీవ్రత ఊహించడానికే కష్టం.

- న్యూస్‌టుడే, ఆత్మకూరు



లక్షల రూపాయలు వృథా



వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలకు పూర్తి చేయడంపై దృష్టి సారించారు. ఇప్పటికే ఆత్మకూరు మండలం పంపనూరు, మదిగుబ్బ, వేపచెర్ల, అసంపూర్తిగా ఉన్నాయి. 4 సంవత్సరాలుగా నిర్మాణాలు చేపడుతున్నా పూర్తి కాలేదు. తలుపూరులో రూ.40 లక్షలతో సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు చేపట్టినా నిరుపయోగంగా మారాయి. వాటిని పాఠశాలకు ఇవ్వాలంటూ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. లక్షల రూపాయలు వృథా అయ్యాయి.

- న్యూస్‌టుడే, ఆత్మకూరు

చేతిపంపు నిరుపయోగం..

పాతూరులో ఉన్న బ్రాహ్మణ వీధి ప్రధాన రోడ్డులో ఉన్న చేతి పంపు కాస్త మట్టి దిబ్బగా మారింది. అత్యవసరానికి స్థానికులు నీరు కావాలంటే ఇబ్బంది పడాల్సిందే. బోరు అంతా మట్టి కుప్పతో నిండిపోయినా తొలగించలేదు. బోరు ఉండీ ప్రయోజనం లేకున్నా నగరపాలక తాగునీటి విభాగం చొరవ చూపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వినియోగంలోకి రావడం లేదు. - న్యూస్‌టుడే, రాణినగర్



IN THE HON'BLE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR : : ANANTHAPURAMU

DRA. No. 84/2024

Between : Shriram Chits (India) Private Ltd., Anantapur - I Branch, Repd by its Manager cum G.P.A. Holder ... DISPUTANT

Vs

G.Krushida & another ... OPPONENTS

1) G.Krushida, W/o G.Anil, R/o D.No. 7/528-A, Rahamath Nagar, Anantapur.

NOTICE TO OPPONENT No.1

డిస్ప్యూటెంట్, డిస్ప్యూట్ బాకీ మొత్తం రూ. **39,960/-** రాబట్టుకొనుటకుగానూ మీ పై దాఖలు చేసిన దావాలో 1వ అపోనెంట్ అయిన మీరు హాజరు అగుటకు గాను **23.10.2024**వ తేదీన వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 11.00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, O/o ది జిల్లా రిజిస్ట్రార్ (R&S), అనంతపురం వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు ఉన్న తెలుపుకోనంతట డిస్ప్యూట్ మీ పరోక్షమున తీర్మానించబడును.

By order of Dy. Registrar of Chits O/o The District Registrar (R & S) Anantapuramu.

రుణ మహోత్సవాలు సద్వినియోగం చేసుకోండి

అరవిందనగర్(అనంతపురం): రానున్న పండుగ సీజన్లను దృష్టిలో పెట్టుకుని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు రిటైల్ పండుగ రుణ మహోత్సవాలను నిర్వహిస్తోంది. కొత్తగా ప్రగతి త్రివేణి-333 డిపాజిట్ పథకం ఈనెల 7న ప్రారంభిస్తాం. పండుగ శుభవేళ సొంతిల్లు, వాహన, తనఖా రుణాలను తక్కువ వడ్డీ, ప్రాసెసింగ్ రుసుములు మినహాయింపు సౌకర్యం ఉందని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు అనంతపురం రీజియన్ మేనేజర్ శ్రీదేవి తెలిపారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు అనంతపురం రీజనల్ కార్యాలయంలో ఆర్.యం. విలేకరులతో మాట్లాడారు.



పలుగు, పార పట్టి

తపోవనం: కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పాలిటెక్నిక్ కళాశాలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలోని పిచ్చిమొక్కలు తొలగించి, గుంతలు పూడ్చి చదును చేశారు.

నియామకాల్లో పారదర్శకత ముఖ్యం

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: సమగ్రశిక్ష పథకంలో సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేయాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు ఎల్లన్న, రామాంజనేయులు, ఆర్ఈఎఫ్ ఎండీ నాగభూషణ డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష కార్యాలయం వద్ద వారు మంగళవారం నిరసన వ్యక్తంచేశారు.

- సమగ్రశిక్షాకార్యాలయంలో సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టుల భర్తీలో అక్రమాలు జరుగుతున్నాయని సంఘం రాష్ట్ర నేత విద్య, సమగ్రశిక్షా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో ప్రధానోపాధ్యాయుడికి గాయాలు

అనంత నేరవార్తలు: నగరం బళ్లారి రోడ్డు కూడలిలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రధానోపాధ్యాయుడికి తీవ్రగాయాలయ్యాయి. నగరానికి చెందిన నాగరాజు గార్లదిన్నె మండలం మర్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు. మంగళవారం ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. స్థానిక బళ్లారి కూడలి వద్ద సిండికేట్ నగర్ వైపునకు వెళ్తుండగా, పక్కనే వెళ్తున్న తమిళనాడుకు చెందిన లారీ ఢీకొట్టింది. వాహన చోదకుడికి కాళ్లు, చేతులకు తీవ్రగాయాలయ్యాయి.

ఉద్యోగాలకు 15 మంది ఎంపిక

తపోవనం: శ్రీ బాలాజీ ఎంసీఏ కళాశాలలో మంగళవారం నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 15 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మొత్తం 200 మంది విద్యార్థులకు వివిధ రకాల పరీక్షలకు హాజరు కాగా.. బృంద చర్చలు, హెచ్ఆర్ రౌండులో ప్రతిభ చూపిన వారిని 15 మందిని ఎంపిక చేశారు. ఏ1 వారు వాయిస్ అండ్ నాన్ వాయిస్ స్థానాలకు ప్రాంగణ నియామకాలు జరిగాయి. ఎంపికైన వారిని కళాశాల కరస్పాండెంట్ పల్లె రఘునాథ రెడ్డి, ఛైర్మన్ పల్లె కృష్ణకిశోర్, పల్లె సింధూరలు అభినందించారు.

అమర్‌నాథ్‌రెడ్డికి ప్రశంసాపత్రం

ఎస్కేయూ, న్యూస్‌టుడే: మానవత రక్తదాతల సంస్థ కన్వీనర్ తరిమెల అమర్‌నాథ్‌రెడ్డికి జాతీయస్థాయి ప్రశంసాపత్రం దక్కింది. రాజస్థాన్‌లోని జైపూర్‌లో మంగళవారం జాతీయస్థాయి రక్తదాతల దినోత్సవం నిర్వహించారు. కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ అతుల్‌గోయల్ ఈ పత్రాన్ని అమర్‌నాథ్‌రెడ్డికి అందజేశారు. ఎస్కేయూ: ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో మంగళవారం ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు.

యువత.. సందేశాత్మక స్ఫూర్తి



నవాజ్‌తో బన్ని, హర్షద్, హుసేన్, బాబా

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే: సెల్‌ఫోన్ చేతిలో ఉంటే ఏదో ఒక వీడియో చేసి యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ఇతర యాప్‌లలో అప్‌లోడ్ చేస్తూ నెటిజన్లకు ఆకట్టుకుంటున్నారు నేటి యువత. ఇదే తరహాలో కొంతమంది రూపొందించిన సందేశాత్మక వీడియోలతో వారికి ఆదాయమూ సమకూరుతోంది. ఫాలోవర్స్‌ను సంపాదించడం కోసం రూపొందించిన కొన్ని వీడియోలు ఆదాయ మార్గాలుగా మారుతుండటంతో మరింత మంది యువకులు దీనిపై ఆసక్తి చూపుతున్నారు. నగరంలో ఇలాంటి ఆదాయ మార్గాలను వెతుక్కుంటున్న వారు చాలామందే ఉన్నారు.

వీడియోలతో ఆదాయం

నగరంలోని అశోక్‌నగర్‌కు చెందిన నవాజ్, తన మిత్రులు బన్ని, హర్షద్, హుసేన్, బాబా ఐదుగురు చిన్నప్పటి నుంచి బీటెక్ వరకు కలిసి చదువుకున్నారు. బీటెక్‌లో హాస్య సన్నివేశాలతో వీడియోలు తీసుకొని యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ ఇతర యాప్‌లలో అప్‌లోడ్ చేశారు. మొదట్లో ఫాలోవర్స్ లేక వారి ఆలోచనను మార్చుకొని సందేశాత్మక అంశాలతో వీడియోలు తీశారు. 8నెలల్లోనే 15 లక్షల మంది ఫాలోవర్స్‌ను సంపాదించుకున్నారు నవాజ్.

- యువత, రైతు ఆత్మహత్యలు, కొంత మంది మోసపూరిత మాటలు నమ్మి మోసపోవటం, చిన్న వయసులోనే గొడవలు, కుటుంబాల్లో చిన్న విషయాలకు జరుగుతున్న మనస్పర్థలు ఇలా.. విభిన్న అంశాలను తీసుకొని వాటిపై అవగాహన కల్పించే విధంగా వీడియోలు చేస్తూ నెటిజన్లకు ఆకట్టుకుంటున్నారు. ఉద్యోగ అవకాశాలు రాక యువత పడుతున్న ఇబ్బందులు, ఉద్యోగం రాకపోయినా చిన్న వ్యాపారాలు చేసుకునేలా స్ఫూర్తి నింపేవి, జీవన శైలిలో మార్పులు వంటి వివరాలతో తీసిన వీడియోలు ఆకట్టుకుంటున్నాయి. ఇలా ప్రస్తుతం ఐదుగురు మిత్రులు ఒక్కొక్కరు తమ యూట్యూబ్ ఐడీలను ఏర్పాటు చేసుకొని ఫాలోవర్స్‌ను పెంచుకుంటూ ఆదాయం గడిస్తున్నారు.